www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 01 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 300 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## కరీంనగర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

- స్నేహితుల నివాసాలకు వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ వెలుతురు మార్చి 31:



రంజాన్ పండగ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో లో మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.కరీంనగర్ లో వారి స్నేహితులు సయ్యద్ షా ఖాజా మొహినుద్దీన్ ఖాద్రి , షాస మొల్ల నివాసానికి వెళ్ళి ఉత్సాహంగా గడిపారు. వారికి స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ ఇంటికి వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ మోసిన్ నివాసానికి వెళ్ళారు. వారికి కుటుంబ సభ్యులకు స్వీట్స్ తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం గారు... మీకు మానవత్వం లేదా?



- జుట్టుపట్టుకుని గొడ్డులాగా బాదుతారా?
- అప్పులు తెచ్చి, భూములమ్మితే తప్ప పాలించే పరిస్థితి లేదా?
- ఆ మాత్రానికి మీరెందుకు?
- కేఏ పాల్ కు అప్పగించినా అదే పనిచేస్తారు కదా?
- ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది?
- వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి?
- రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2 వేల కోట్లు మాత్రమే
- హెచ్ సీయూ ఘటనపై తక్షణమే విచారణ జరపాలి
- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- సన్నబియ్యం కార్యక్రమంలో ప్రధాని ఫోటో ఏది?
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్.....

హైదరాబాద్ వెలుతురు మార్చి 31:
హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ భూములను రక్షించేందుకు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేయడంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్దతి? భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అంత మాత్రాన మీరెందుకు...కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా?"అంటూ మండిపడ్డారు.
బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొనేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఆయనేమన్నారంటే...
అందరికీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు. నిన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీ చూసి బాధపడని వాళ్లు లేరు. ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఏదో గొప్ప పనిచేశామని అనుకుంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేనట్లుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్దతి? భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? ఈనెల జీతాలివ్వాలంటే భూములు అమ్మాల్సిందేనా? భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా?
2 లో..

## గంగా జమునా తెహజీవ్‌కు తెలంగాణ ప్రతీక

- ముస్లీం సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు
- మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ వెలుతురు మార్చి 31:



శతాబ్దాలుగా గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సోదరులందరికీ మంత్రి కొండా సురేఖ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా
2 లో..

## రాజీవ్ యువ వికాస పథకానికి అధికం గా దరఖాస్తు చేసుకోవాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భట్టి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో ,మార్చి 31:
రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి
2 లో..

## హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్రూప్

- దేశంలోనే హైదరాబాద్ లో నెలకొప్పే మొదటి జీసీసీ
- సిఎం రేవంత్ రెడ్డిని స్వగృహంలో కలసిన వాన్ గార్డ్ ప్రతినిధి బృందం

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 31:
ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'వాన్‌గార్డ్' గ్రూప్ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (GCC) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఎ.రేవంత్ రెడ్డి తో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో



జీసీసీ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.వాన్ గార్డ్ గ్రూప్ సీఈఓ సలీం రాంజీ , ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్ , చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్ , జీసీసీ – వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు.ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు వాన్‌గార్డ్ తెలిపింది. రాబోయే 4 సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది.వాన్‌గార్డ్
2 లో..

## మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్

- జోక్ కాదు..నిజమే చెబుతున్నాను
- అమెరికా అధ్యక్షుడు ట్రంపం సంచలన వ్యాఖ్య



2 లో..

## హెచ్ సీ యూ భూములను పరి రక్షణ కోసం పోరాటం చేయాలి: కేటిఆర్

### కేటీఆర్ ను కలిసిన హెచ్ సీ యూ విద్యార్థులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 31:
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గమైన అణచివేతను పాల్పడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు, సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన హెచ్‌సీయూ విద్యార్థులు ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడుతూ వారి పోరాటానికి అండగా ఉంటామని



తెలిపారు,తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తొలిదశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని కేటీఆర్ చెప్పారు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు,హెచ్‌సీయూ దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది,హెచ్‌సీయూ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది ఈమధ్య కొత్త తరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు
2 లో..

## ఢిల్లీలో బీసీల మహాధర్నా ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్

న్యూఢిల్లీ వెలుతురు మార్చి 31:
న్యూఢిల్లీ జంతర్ మంతర్ లో ఏప్రిల్ 2 న బీసీ సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ గారు హాజరయ్యే "బీసీల మహాధర్నా" కార్యక్రమానికి సంబంధించి సోమవారం సాయంత్రం ఢిల్లీలో సభా ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఓబీసీ బీసీ మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షులు అళ్ళ రామకృష్ణ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర



శ్రీహరి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గిరాగాని బిక్షపతి గౌడ్, జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఎంబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బడేసాబ్, బీసీ పొలిటికల్ జెఎసి యువజన విభాగం అధ్యక్షుడు చింతపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

- స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి31( వెలుతురు):
కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ



ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు
2 లో..

## నేతల చుట్టూ తిరిగితే పదవులు రావు

- ప్రజల్లోకి వెళితేను గుర్తింపు దక్కుతుంది
- వారికే పార్టీ పరంగా పదవులు వరిస్తాయి
- విభేదాలు వీడి కలసికట్టుగా పనిచేయాలి
- యలమంచిల టిడిపి కార్యకర్తల సమావేశంలో లోకేశ్

అనకాపల్లి,మార్చి 31( వెలుతురు):
అందరం కలిసి పోరాడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర తిరిగి రాశామని..164 స్థానాలు కైవసం చేసుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ అన్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, అయితే కొందరు తమచు÷–టూ తిరిగితే పదవులు వస్తాయని అనుకుంటున్నారని, అలాంటి అవకాశం లేదని
2 లో..



## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,మార్చి31( వెలుతురు):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ– సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్
2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక

దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం మంత్రి కార్యాలయం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఒక మాసం పాటు కఠోర ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.దముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలుండాలని మంత్రి కొండా సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్

**వాషింగ్టన్,మార్చి31( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నారు. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటు-న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించ కపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్ పేర్కొన్నారు. నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు- రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు-వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు-) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.

## హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్రూప్

ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు సేవలు అందిస్తోంది. హైదరాబాద్ లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్? హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI), డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు వాన్‌గార్డ్ ముందుకు రావటం సంతోషకరమైన పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైసింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని వివరించారు.జీసీసీ నెలకొల్పడానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని కంపెనీ సీఈవోసలీంరాంజీఅభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామని తెలిపారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి అధికం గా దరఖాస్తు చేసుకోవాలి



విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ,రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్లైన్లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం కూకట్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారు... మీకు మానవత్వం లేదా?

- రేషన్ బియ్యం ఖర్చులో రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేసేది కేంద్రమే
- కిలోకు రూ.40లు చెల్లిస్తోంది మేమే
- మీరు భరించేది కిలోకు రూ.10 మాత్రమే
- ఈ విషయంలో మోదీ ప్రభుత్వం గొప్పదా? రాష్ట్ర ప్రభుత్వం గొప్పదా?
- అయినా కేంద్ర సహకారంపై ఎందుకు నోరు విప్పరు?
- జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ ఒక్కటైనయ్
- మజ్లిస్ ను గెలిపించేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు
- ఈ మూడు పార్టీల కుట్రలను తెలంగాణ సమాజం గమనించాలి
- 100 శాతం బీజేపీ పోటీ చేయాలన్నదే ఆలోచన త్వరలోనే పార్టీ నిర్ణయం ప్రకటిస్తుంది
- గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలపై విద్యార్థుల్లో అభ్యంతరాలున్నాయి
- వెంటనే న్యాయ విచారణ జరపండి
- మెరిట్ విద్యార్థులందరికీ న్యాయం చేయాలన్నదే బీజేపీ డిమాండ్

రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన?
ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే రూముల్లో దూరి కొడతారా? రాత్రివేళ ఇష్టమొచ్చినట్లు కొట్టి అరాచక పాలన చేస్తారా? లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. మొత్తం ఘటనపై విచారణ జరపాలి. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది? వాళ్లంతా విద్య గురించి మాట్లాడేవాళ్లు కదా? కమ్యూనిస్టు భావజాలంతో కొట్లాడతామని చెప్పుకుంటారు కదా? మరి వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి? వేల కోట్లకు భూములమ్మితే మీకు కూడా కమీషన్లు వస్తున్నాయని మౌనంగా ఉన్నారా? స్పష్టం చేయాలి. అసలు వర్సిటీ భూములు అమ్మాల్సిన కర్మ ఏంది? అమ్మడానికి మీరెవరు? అభివృద్ధి పేరుతో భూములను అమ్మి పాలించడానికి మీరెందుకు? కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా? మరి అప్పులు తెచ్చి, భూములు అమ్మి, ప్రజల ఆస్తులను అమ్ముతామని ఎన్నికలకు ముందే ఎందుకు చెప్పలేదు? చెబితే ఒక్క ఓటు కూడా పడకపోయేది కదా? అందుకే హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఈ విషయంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది.
రేషన్ బియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలి. సన్నబియ్యం విషయంలో మొత్తం ఖర్చు ఎంత? అందులో కేంద్ర, రాష్ట్ర వాటా ఎంతో స్పష్టం చేయాలి. ఈ బియ్యం విషయంలో ఏటా నరేంద్రమోదీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తోంది. కిలోకు రూ.40 చొప్పున ఖర్చు చేస్తోంది కేంద్ర ప్రభుత్వమే. వడ్ల కొనుగోలు మొదలు, రవాణా, మిల్లింగ్, సుతిలీ తాడు ఛార్జీలన్నీ భరించేది కేంద్రమే. ఆఖరికి రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు కోసం అప్పు తీసుకొస్తే...వడ్డీతోసహా పైసలన్నీ చెల్లించేది కేంద్రమే. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.10లు మాత్రమే భరిస్తోంది. మహా అంటే రూ.2 వేల కోట్లకుపైగా భారం పడుతోంది. ఈ లెక్కన రూ.10 వేల కోట్లకు పైగా చెల్లిస్తున్న మోదీ ప్రభుత్వం గొప్పదా? 2 వేల కోట్లకుపైగా భరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గొప్పదా? ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. కేంద్రం ఇంత చేస్తున్నా నిన్న జరిగిన కార్యక్రమంలో ఈ విషయాన్ని ఒక్క సారైనా చెప్పారా? ప్రధానమంత్రికి కనీసం థ్యాంక్స్ చెప్పరా? అసలు ప్రధాని ఫోటో పెట్టకపోవడం ఎంత వరకు కరెక్ట్? సీఎం ఫోటో పెట్టడంలో తప్పు లేదు... కానీ ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదన్నదే మా ప్రశ్న.
జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటి కాబోతున్నయ్. మజ్లిస్ అభ్యర్థిని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నయ్. ఇప్పటికే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి ఈ రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. త్వరలో హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నయ్. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయి. అట్లాగే జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసే ఎంఐఎం అభ్యర్థికి మద్దతిస్తున్నాయి. నిజానికి బీఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో అత్యధికంగా 70కిపైగా ఓట్లున్నాయి. అయినా పోటీ చేయడం లేదు. కాంగ్రెస్ కూడా అంతే. మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనయ్. ఈ మూడు పార్టీలు ఒక్కటే అనడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ లేదు. తెలంగాణ సమాజ ఆలోచించాలి. ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్ ను, తెలంగాణను మజ్లిస్ చేతుల్లో పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయాలని భావిస్తోంది. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకుంటాం.గ్రూప్ 1 పరీక్షలంతా గందరగోళంగా ఉంది. గతంలో బీఆర్ఎస్ మాయంలో గ్రూప్ 1 పరీక్ష లీక్ అయ్యింది. కాంగ్రెస్ పాలనలో గ్రూప్ 1పై అభ్యర్థులు అనేక అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

# హెచ్ సీ యూ భూములను పరి రక్షణ కోసం పోరాటం చేయాలి: కేటిఆర్



బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున, పార్టీ తరఫున అడుగుతున్నామనీ కేటిఆర్ తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థులపైన, యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్నదన్నారు, వందల బుల్డోజర్లను, హిటాచీ యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపిమరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడు తున్నదో చెప్పాలి ,గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారిందన్నారు, భారతదేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయన్నారు, పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరి నిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే,పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది,ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారన్నారు,ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపైన అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు,2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది కేవలం స్టేడియంలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నదనీ ఆయన చెప్పారు మొన్న 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాపైన ప్రజలు నిర్ణయిస్తారు,ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు ,45,000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం సమాధానం చెప్పాలి,అడ్డమొచ్చిన విద్యార్థులను ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది,అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలకు వన్యప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేవా రాహుల్ గాంధీ హైకోర్టులో ఇప్పటికే ఈ అంశంపైన పర్యావరణహితం కోసం ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేయడం జరిగింది,అయితే ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల కన్నా ముందే అరాచకంగా వ్యవహరిస్తున్నది ఎందుకు రాహుల్ గాంధీ స్పందించడం లేదు,గతంలో రాహుల్ గాంధీ సెంట్రల్ యూనివర్సిటీకి రెండుసార్లు వచ్చి వెళ్లారు. మరీ అలాంటిది విద్యార్థులపైన ఇన్ని అరాచకాలు జరుగుతున్నా.. పర్యావరణంపైన ఇంత అక్రమంగా తమ సొంత ప్రభుత్వం దాడి చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు ,ఈ సమావేశంలో హెచ్ యూ సి యూనివర్సిటీ విద్యార్థులు పాల్గోన్నారు,

# నేతల చుట్టూ తిరిగితే పదవులు రావు

ముక్కుసూటిగా చెప్పారు. సోమవారం యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఎవరెంతగా కష్టపడితే అంతగా గుర్తింపు ఉంటుందన్నారు. అందరి చిట్టాలు కంప్యూటర్లలో ఉన్నాయని, చంద్రబాబు నేరుగా పర్యవేక్షిస్తారని అన్నారు. నాయకలు చుట్టూ తిరిగితే లాభం లేదని గుర్తించాలన్నారు. జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలమని, ఆ తర్వాతే ఎవరైనా అని స్పష్టం చేశారు. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. అలకలుమాని పార్టీ కోసం పని చేయాలని కోరారు. మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నామని తెలిపారు. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే తాను ఎక్కువగా పోరాడుతుంటానని వెల్లడించారు. ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తామన్నారు. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలని తెలిపారు. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారని.. ఎన్నో కేసులుపెట్టి హింసించారన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే అని తెలిపారు. తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సర్పంచ్‌లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని అన్నారు. తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ-సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు-చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేలు..

**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:**
తెలంగాణలో బీసీ ల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఏప్రిల్ 2 వ తేదీ ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నా కి పిలుపు.. ఢిల్లీలో బీసీ సంఘాల మహాధర్నా లో పాల్గొనీ సంఘీభావం తెలపనున్న ఏఐసీసీ అగ్రనేత ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి , ఈర్లపల్లి శంకరయ్య, అన్ని రాజకీయ పార్టీల నేతలు , ప్రతిపక్ష పార్టీల ఎంపీలు తెలంగాణ శాసన సభలో ఇటీవల బీసీ లకు రాజకీయ , విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చేసిన చట్టాన్ని 9 వ షెడ్యూల్ చేర్చాలని ఏప్రిల్ 2, 3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలు చెప్పి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్న తెలంగాణ మంత్రుల బృందం.. ఏప్రిల్ 2, 3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లు కు మద్దతు కోరనున్న తెలంగాణ కాంగ్రెస్ బృందం.

## ఢిల్లీలో ఏప్రిల్ 2 న జరిగే బీసీ మహాధర్నా ను మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు గారి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మేకపోతుల నరేందర్ గౌడ్, బిసి సంఘం నాయకులు



**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 31:**
ఏప్రిల్ 2 న జరిగే బీసీ మహా ధర్నా కోసం మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు గారి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, జాతీయ ఓబీసీ మేధావుల పోరం ఆళ్ల రామకృష్ణ, మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, డా:పరికి పండ్ల అశోక్, నరహరి, పర్వతం సతీష్ పటేల్, లక్ష్మణ్ యాదవ్, రామలింగం యాదవ్ పాల్గొన్నారు.

## హెచ్‌సియూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు

- రిజిస్ట్రార్ కీలక ప్రకటన

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
గచ్చిబౌలి భూములపై హెచ్‌సీయూ రిజిస్ట్రార్ సోమవారం కీలక ప్రకటన చేశారు. యూనివర్సిటీ- భూమిని అన్యాక్రాంతం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పర్యావరణం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూమిని బదిలీ చేయాలి అంటే విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. 2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ భూమి ఎలా ఉందని ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని తేల్చిచెప్పారు. హద్దులు అంగీకరించినట్లు టీ-జీఐఐసీ చేసిన ప్రకటనను ఖండించారు. ఇప్పటి వరకూ భూమి సరిహద్దులు గుర్తించలేదని అన్నారు. ఈ విషయంపై హెచ్‌సీయూకు సమాచారం ఇవ్వలేదని రిజిస్ట్రార్ తెలిపారు. భూమిని కేటాయించడంతో పాటు- పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి కూడా ప్రభుత్వాన్నికోరతామని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ తెలిపారు. ఇటీ-వల పత్రికల్లో వచ్చిన టీ-జీఐఐసీ ప్రకటనను కూడా ఖండించారు.

# బీసీ ప్రధానిగా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

- కేంద్రం బీసీల వైపా... అగ్రవర్ణాల వైపో తేల్చుకోవాలి
- మాటిమాటికి బీసీ ఎజెండా అనడం కాదు..
- 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపండి
- ఢిల్లీలో రాచాల డిమాండ్

**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 31:**
సమయం వచ్చినప్పుడల్లా ప్రధాని మోదీ తాను బీసీ అని చెప్పుకోవడం కాదు... బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని పార్లమెంటులో వెంటనే ఆమోదించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఢిల్లీ జంతర్ మంతర్లో ఏప్రిల్ 2 న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బీసీల మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీసీ సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం



కూడా చేసిందన్నారు. బీసీల ఆకాంక్షల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, బీసీలకు భరోసా కల్పించిన రాహుల్ గాంధీ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి బీసీ సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కేంద్రం బీసీల వైపా.. లేదా అగ్రవర్ణాల వైపా తేల్చుకోవాలని, పేద ప్రజల వైపు ఉంటారో... పెట్టుబడిదారుల వైపు ఉంటారో నిర్ణయించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. మాటిమాటికి బీసీ ఎజెండా అనడం కాదు.. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని అని డిమాండ్ చేశారు. తెలంగాణ మాదిరిగానే అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలని, మెజారిటీగా ఉన్న బీసీల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం బీసీ ఎజెండా కాకుండా బీసీల రాజ్యాధికారం కోసం విధానం ప్రకటించాలన్నారు. బుధవారం జరగబోయే మహాధర్నాకు వచ్చే వారికి ప్రత్యేక రైలు సదుపాయం, భోజనం, వసతి సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, జాతీయ ఓబీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, జైగౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్, ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు కిరణ్ కుమార్, పరికిపండ్ల అశోక్, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు బడేసాబ్, చింతపల్లి సతీష్, వివి గౌడ్, అంజన్న యాదవ్, దేవర శివ, రాఘవేందర్, బిక్షపతి, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాప్ సంస్కృతి, సృజనాత్మకతను ప్రోత్సహించే భారత్ అతిపెద్ద కాస్ప్లే ఛాంపియన్షిప్ కు ఆతిథ్యమివ్వనున్న వేవ్స్-2025

WAVES
World Audio Visual & Entertainment Summit
Connecting Creators, Connecting Countries

**వెలుతురు పిఐబీ హైదరాబాద్ 31 మార్చి 2025:**
క్రియేటర్స్ స్ట్రీట్, తెలంగాణ ప్రభుత్వ ఎపికో కాన్ భాగస్వామ్యంతో, ఐసీఏ ఇండియన్ కామిక్స్ అసోసియేషన్, ఫోర్బిడెన్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ), తెలంగాణ వీఎఫ్ఎక్స్ అనిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (టీవీఏజీఏ), భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్‌షిప్‌ను సగర్వంగా ప్రకటించాయి. ఇది భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కోస్ప్లే పోటీగా నిలవనుంది. 2025 మే 1 నుంచి 4 వరకు ముంబయిలో జరుగనున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమిట్ (వేవ్స్)- 2025 లో ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ను నిర్వహించనున్నారు. దేశంలోని అత్యంత ప్రతిభావంతులయిన కోస్ప్లేయర్లను ఈ కార్యక్రమం ఒక్కచోట చేర్చి, పాప్ సంస్కృతి ప్రపంచంలో వారి కళాత్మకత, అంకితభావం, నైపుణ్యాన్ని ఘనంగా ఆవిష్కరించనుంది.

### వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్‌షిప్ గురించి

వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్‌షిప్ దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కోస్ప్లే సముదాయాన్ని ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ స్థాయి వేదికను అందిస్తూ, పాల్గొనేవారికి తమ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, పాప్ సంస్కృతి పట్ల ఉన్న అభిరుచిని ప్రదర్శించడానికి ఇది గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ ఛాంపియన్‌షిప్, దేశంలో విస్తరిస్తున్న వినోద, ఏవీజీసీ - ఎక్స్ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ) రంగాలకు అనుగుణంగా ఉంటుంది. ఇది కాస్ట్యూమ్ డిజైన్, ప్రదర్శన, పాత్ర అభినయంలో స్వీయ వ్యక్తీకరణ, కొత్తదనాన్ని ప్రోత్సహిస్తుంది.

## మైనారిటీ నాయకుడు షేక్ గౌసోద్దీన్ ఇంట్లో ఉప ముఖ్యమంత్రి భట్టి



**వెలుతురు, ఖమ్మం జిల్లా, మార్చి 31:**
రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం నాడు మధిర పట్టణంలోని ముస్లిం కాలనీలో మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌసోద్దీన్ నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారితో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో ముస్లిం భారీగా పాల్గొన్నారు,

## హయత్ నగర్ లో అగ్ని ప్రమాదం

- లక్ష్మీ ప్రియ కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదం
- 20 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని అధికారులు వెల్లడి
- ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారుల వివరణ
- స్క్రబ్ గోదాంలో భారీగా సంభవించిన అగ్ని ప్రమాదం

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 31:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని లక్ష్మి ప్రియ కాలనీలో ఉన్న ఓ స్క్రాబ్ గోదాం లో సోమవారం నాడు అగ్ని ప్రమాదం సంభవించింది, దీంతో గోదాంలో అగ్నిప్రమాదం కు గురై



20 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితులు చెబుతున్నారు,స్థానికుల సమాచారంతో అగ్నిమాపక శాఖ అధికారులు రంగంలోకి దిగారు వారికి తోడుగా స్థానిక పోలీసులు కూడా రంగంలోకి దిగడంతో మంటలు అదుపులోకి వచ్చాయి, అయితే భారీగా పొగ వ్యాపించడంతో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించిన ఆస్తి నష్టం జరిగిన ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు,సకాలంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు మూడు అగ్నిమాపక యంత్రాలను రంగంలోకి దింపారు,




# సంపాదకీయం..

## చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు,తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిథ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

## "అక్బరుద్దీన్ భాష అర్థమైతలేదని అనడం లేదు"!

# భారతదేశం అంటేనే భాషలకు పుట్టినిల్లు

భారతదేశం అంటేనే భాషలకు పుట్టినిల్లు. భారతదేశంలో మాట్లాడినన్నీ భాషలను ప్రపంచంలో ఏదేశంలో మాట్లాడరు. ఇక్కడ 22 భాషలకు రాజ్య భాషగా గుర్తింపునిచ్చింది. అందులో తెలుగు భాష కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అధికార భాషగా తెలుగుకు గుర్తింపును ఇచ్చారు. కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి యానాం జిల్లాలో, పశ్చిమ బెంగాల్ లో, దక్షిణాఫ్రికాలో తెలుగుకు రక్షిత భాషగా గౌరవం ఉన్నది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో 14వ,స్థానం తెలుగు భాషకు ఉంది. 2022 లెక్కల ప్రకారంగా దాదాపు 96 మిలియన్ల మంది తెలుగులో మాట్లాడుకుంటారు. కాని అప్రజాస్వామికం ఏమిటంటే ? పార్లమెంటులో ప్రతినిధులకు రాజ్య భాషలను మాట్లడానికి స్వేచ్ఛ లేదు. మనది 78 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశం. 75 ఏండ్ల సర్వసత్తాక గణతంత్ర ప్రజాస్వామ్య దేశం. కాని పౌరులకు, అలాగే చట్ట సభల ప్రతినిధులకు తమ భాషలలో సమస్యలపై ప్రశ్నించే హక్కు లేదు. ఇందులో తప్పు ఎవరిదని నిందించవలసి వస్తే? ప్రజాస్వామికంపై ప్రమాణం చేస్తున్నవారందరి తప్పని చెప్పకతప్పదు. సాంకేతిక పరిజ్ఞానంతో అనేక సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. పని భారాన్ని తగ్గించుకోవడానికి, అధిక ఉత్పత్తిని, ఉత్పాదకతను సాధించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్నాము. కాని ప్రజల భాషలలో, భావాలను వ్యక్తం చేసేటప్పుడు ఎందుకు?ఎద్దేవా చేస్తున్నారు. ఎందుకు??ఆత్మన్యూనత భావానికి గురిచేస్తున్నారు. ఎందుకంటే ? ప్రజల భాషలలో సమస్యలను నివేదించే అవకాశాన్ని ఇచ్చినట్లయితే తప్పకుండా పరిష్కారం చూపే భాధ్యతలను ప్రభుత్వం వహించవలసి ఉంటుంది. నందమూరి హరికృష్ణ ఎంపీగా పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల విభజనపై 2020 సెప్టెంబర్ 2 న, తెలుగులో మాట్లాడుచుంటే సభాపతి నిలువరించాడు. 2022 డిసెంబర్ 12న, కాంగ్రెస్ ఎంపీ అనుముల రేవంత్ రెడ్డి రూపాయి విలువ పతనంపై హిందీలో మాట్లాడినప్పుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎద్దేవా చేసినట్లుగా జవాబు చెప్పింది.""మానినే సదస్సు జో తెలంగాణాసే ఆతే,ఉనికే హిందీ కమ్ జోర్ బోలిరే,మేరా హిందీ కమ్ జోర్ హై,పీర్భీ కమ్ జోర్ హిందీకో కమ్ జోర్ హిందీమే జవాబు దేరాయి. దానికి రేవంత్ రెడ్డి న్యూనతకు లోన్ కాకుండా గట్టిగానే జవాబు చెప్పాడు."ఫైనాన్స్ మినిస్టర్ జీనే, మేరా లాంగ్వేజ్ కే బారేమే, కుచ్ కామెంట్ కీయే, హే టీక్ నియే,క్యోకే మైసూద్ర హు, మేరాక్ స్వచ్ఛ హిందీ నయాతా హెూగా, ఓ బ్రాహ్మణ వాదీ హెూగా,హున్ కేలియే లాంగ్వేజ్ అచ్చా హెూగా, కోయి ప్రాబ్లమ్ నీయే. అంటూనే రూపాయి విలువ పతనంపై తమ వాదనను సమర్ధవంతంగా సభలో చెప్పాడు. 2025 మార్చి 26 న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో "ఎఐఎంఐఎం"(ఆల్ ఇండియా మజ్లీస్ఇు ఇత్తె హాదుల్ ముస్లిమీన్)పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఉర్దూ, ఇంగ్లీష్ భాషలో, రాష్ట్రంలో రేప్, కిడ్నాప్ నేరాలు ఎక్కువైపోయినవని సభలో లేవనెత్తారు. దానికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలుగులో వివరణను ఇచ్చారు. దానికి సమాధానం పడని అక్బరుద్దీన్ ఒవైసీ ఆమెకు ఇంగ్లీష్, ఉర్దూ రాదు. నేను చెప్పేది అర్ధం కాదు. వారికి నేను చెప్పేది అర్ధం కాకుంటే సారీ చెప్పడం తప్పా నేను చేసేదేమి లేదంటూ వాఖ్యానించారు. దానికి సీతక్క నా మాతృభాష తెలుగు భాషని, గూడెంలో పుట్టి పెరిగానని వివరణను ఇచ్చారు. అసెంబ్లీలో భాషలపై వచ్చిన వాదోపవాదాలు సోషల్ మీడియాలలో వైరల్ అయింది. నిజంగా కూడా భాషాధిక్యతకు ప్రజలు స్పందించడం సహజం. అక్బరుద్దీన్ ఒవైసీ తన ప్రసంగాలతో ఎదుటివారిని ఆకర్షింప చేయడం, రెచ్చగొట్టడం కొత్త కాదు. ఎఐఎంఐఎం పార్టీకి దాదాపు 108 ఏండ్ల చరిత్ర ఉంది. 1927 నవంబర్ 12 న హైదరాబాద్ స్టేట్ కు చెందిన నవాబ్ మహమూద్ నవాజ్ ఖాన్ ఖిలే దార్ ద్వారా ఉల్మా ుమెమషైకీన్ సమక్షంలో స్థాపించబడింది. మొదటి సమావేశం నవాజ్ ఖాన్ ఇంట్లో జరిగింది. 1938లో బహదూర్ యార్ జంగ్ ఎంఐఎం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మొదట్లో సాంస్కృతిక మతపరమైన మేనిఫెస్టోతో పని చేసింది. 1944 లో బహదూర్ యార్ జంగ్ మరణాంతరం ఖాసీం రజ్వీ నాయకుడైనారు. భారత ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్ పై చేసిన పోలీస్ చర్య (ఆపరేషన్ పోలో) అనంతరం భారతదేశంలో విలీనం చేశారు. అలాగే ఖాసీం రజ్వీతో సహా రజాకార్లను అరెస్ట్ చేసింది. 1957లో పాకిస్థాన్ కు వెళ్లాలనే షరతులతో జైలు నుంచి విడుదల చేశారు. 1958లో ఖాసీం రజ్వీ అనంతరం అబ్దుల్ వాహిద్ ఒవైసీ అనే న్యాయవాది ఎంఐఎం ను ఎఐఎంఐఎం గా విస్తరింప చేశారు. అబ్దుల్ వాహిద్ ఒవైసీ తరువాత కుమారుడైన సుల్తాన్ సలాహూద్దీన్ ఒవైసీ నాయకుడైనారు. 1960 లో హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో పోటీ చేసి 24 డివిజన్ లలో గెలిచి ప్రధాన ప్రతిపక్షం హెూదాను దక్కించుకున్నారు. సుల్తాన్ సలా హూద్దీన్ ఒవైసీ మల్లేపల్లి డివిజన్ నుండి గెలుపొందారు. 1962 లో సుల్తాన్ సలా హూద్దీన్ ఒవైసీ హైదరాబాద్ లోని పాతేర్ గట్టి నియోజకవర్గం నుండి గెలిచి అసెంబ్లీలో అరంగేట్రం చేశారు. 1967 లో ఆంధ్రప్రదేశ్ లో ఎఐఎంఐఎం మూడు శాసన సభ స్థానాల్లో గెలుపొందింది. 1984లో సలార్‌ఎమిల్లత్ సుల్తాన్ సలా వుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ లోకసభ నియోజకవర్గం నుండి గెలిచి పార్లమెంటులోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అసదుద్దీన్ ఒవైసీ ఎంపీగా, అక్బరుద్దీన్ ఒవైసీతో కలిపి ఏడుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, 67 మంది మున్సిఫల్ కార్పోరేటర్స్, 70 మంది కౌన్సిలర్స్ మరియు పొరుగు రాష్ట్ర చట్ట సభల్లో కూడా ప్రాతినిధ్యం కలిగి ఉన్నారు. సాధారణంగా మెజారిటీ ప్రజలకు మతం,భాష,ప్రాంతంపై విశ్వాసం, మక్కువ ఉంటుంది. ఇవి మనోభావాలకు సంబంధించినవి. మన మనస్సును నొప్పించే మాటలను మనం ఏవిధంగానైతే బాధపడుతామో మనం కూడా ఇతరుల మనోభావాలను బాధపెట్టే విధంగా మాట్లాడితే వారు కూడా బాధపడుతారన్న లౌక్యంతో వ్యవహరిస్తే సౌమ్యం పరిఢవిల్లుతుంది. తెలంగాణలో గొప్ప నానుడి ఉంది. మాట పోతే/జారితే దొరకదు. ముల్లె పోతే సంపాయించుకోవచ్చు. అయితే అక్బరుద్దీన్ ఒవైసీ మాటలలో దిట్టనే. అదే సమయంలో ఆయన ప్రసంగాలు హింసను ప్రేరేపించే విధంగా ఉంటాయన్న అభియోగాలు కూడా ఉన్నవి. పోలీసులు లేకపోతే 100 కోట్ల మంది హిందువులతో 25 కోట్ల మంది ముస్లింలు తమ శక్తిని నిరూపించుకోవడానికి కేవలం 15 నిమిషాలు చాలని ప్రసంగించిన అభియోగం ఉంది. సల్మాన్ రష్దీ హైదరాబాద్ ను సందర్శించుతే ఆయనపై ఉన్న ఫత్వాను సమర్థిస్తానని ప్రకటించారు. 2012 డిసెంబర్ 22న అప్పటి అదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన ర్యాలీలో హిందూత్వ సంఘాలపై వివాదస్పద వాఖ్య లు చేసిన, దేవుళ్లను కించపరిచిన, హిందూ దహనాన్ని అపహాస్యం చేసిన అభియోగాలపై హైదరాబాద్ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలైంది. అప్పటి ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమీషన్ హైదరాబాద్ పోలీస్ కమీషనర్ ను విచారణను జరుపమని ఆదేశించారు. 2013 జనవరి 5న ముంబైలో కూడా కేసు నమోదైంది. అయితే వడోదరలోని కోర్టు అక్బరుద్దీన్ ఒవైసీ ద్వేషపూరిత ప్రసంగంపై నోటీస్ ను జారీ చేశారు. అప్పటి అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాసిక్యూట్ చేయడానికి ఆమోదం తెలిపారు. అక్బరుద్దీన్ ఒవైసీ అనారోగ్య కారణాల వలన నిర్మల్ పట్టణంలో పోలీసు శాఖ సమన్లకు సకాలంలో సమాధానం ఇవ్వలేదు. విచారణకు హాజరు కావడానికి నాలుగు రోజుల గడువు కోరారు. జనవరి 7న అక్బరుద్దీన్ ఒవైసీకి తన ఇంట్లో వైద్యుల బృందం వైద్య పరీక్షలు చేశారు. విచారణకు సరిపోయే ఆరోగ్యంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. అక్బరుద్దీన్ ఒవైసీ తనపై కింది కోర్టులలో దాఖలైన కేసులను కొట్టి వేయాలని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. మరల జనవరి 8న, గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేసి అరెస్టును నిరోధించడానికి ఎటువంటి అనారోగ్య కారణాలు లేవని నిర్ధారించారు. అప్పుడు పోలీసులు అక్బరుద్దీన్ ఒవైసీని అరెస్ట్ చేశారు. దాదాపు 40 రోజుల జైలు జీవితం అనంతరం 2013 ఫిబ్రవరి 15న బెయిల్ పై విడుదల అయ్యారు. చిన్న పిల్లలకు లోకమే కుటుంబం అని బోధిస్తాము. మమతలు, మమకారాలు మనుషుల లక్షణంగా భావిస్తాము. కార్పోరేట్ పరి భాషలో సరళీకరణ, ప్రపంచీకరణ విశ్వవ్యాప్తంగా పరిణతి చెందిందని చెప్పుకుంటున్నాము. మన భారత దేశ ప్రధాని ఐక్యరాజ్యసమితిలో మాతృభాష హిందీలో మాట్లాడారని సంబరపడ్డాము. దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పలు పాశ్చాత్య దేశాల్లో హిందీ భాషలో ప్రసంగిస్తున్నారు. కాని ఎక్కడ కూడా మీ హిందీ భాష అర్ధమైత లేదని ప్రపంచ దేశాలు అభ్యంతరం తెలుపలేదు. ఎద్దేవా చేయలేదు. అటువంటప్పుడు మన భారత పార్లమెంటులో 22 రాజ్య భాషలలో మాట్లాడే అవకాశం, సమస్యలను నివేదించే అవకాశాన్ని ఎందుకు? ఇవ్వడం లేదనేది జవాబు చెప్పలేని బేతాళుడి ప్రశ్న ఏమి కాదు. అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అవిభక్త ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఆరు పర్యాయాలుగా ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో మాట్లాడుచున్నారు. శాసనసభ సమావేశాలను ఎలక్ట్రానిక్ మీడియాలో వీక్షించుచున్న మెజారిటీ ప్రజలకు ఇంగ్లీషు, ఉర్దూ రాదు. అయినగాని అక్బరుద్దీన్ ఒవైసీ ప్రసంగాలను మాకు అర్థమైతలేవని ప్రజలు ఏనాడు వాఖ్యానించలేదు. పైగా ఆసక్తిగల వారు అక్బరుద్దీన్ ఒవైసీ ప్రసంగాలను తెలుగు ప్రింట్ మీడియాలో చదివి అకళింపు చేసుకుంటున్నారు. భాషాధిక్యం ప్రజాస్వామ్యంలో భావవ్యక్తీకరణకు అడ్డుకారాదు. రాజ్య భాషలలో మాట్లాడే అవకాశాన్ని,నివేదించే అవకాశాన్ని ఎల్లవేళల ప్రజలకు ఇవ్వాలి. ప్రజల మాతృభాషలలో పాలనను కొనసాగించి ప్రజలకు చేరువ కావాలి. దానితో పాలకులు, యంత్రాంగం, ప్రజల మధ్యన భాషాధిక్యతపోయి పరిపాలన విధానంలో ప్రజల భాగస్వామ్యం పెరిగి ప్రజాస్వామ్య సౌధం పరిఢవిల్లుతుంది.



కృతజ్ఞతలతో
మీ భవదీయుడు
మేరుగు రాజయ్య
సెల్ నెంబర్ 9441440791.

# ఖచ్చితంగా మద్దతు ధరల అమలు

- మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం
- రైతులను ఆదుకునేలా సహకార వ్యవస్థ

హైదరాబాద్,మార్చి31( వెలుతురు):
సహకార వ్యవస్థ రానురాను పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఎపిలో సహకార బ్యాంకులను గత ప్రభుత్వం దివాళా తీయించింది. అక్రమంగా డబ్బులను కొల్లగొట్టారు. ఇందులో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలుగా నిలిచాయి. సహకారరంగంపై నేతలు ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా సహకారపదవులు అనుభవించిన నేతలు ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సహకార సంఘాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతువిధానాలు రూపొందించడంలో ఇది పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా



మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రైతుబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భరోసా కలిగించాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుభరోసా, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఏ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన పథకాలు సత్ఫలితాలు ఇవ్వాలి.

# ఏప్రిల్ 2 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి హాజరు కండి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారిని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కలసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నా కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఆదివారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారిని కలిసి ఆహ్వానించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

## ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జనకు

- మద్దతు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి వినతిపత్రం సమర్పించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** దేశవ్యాప్తంగా జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని అలాగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తు ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగే బీసీల పోరుగర్జనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారికి వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు దేశ జనాభాలో సగానికి పైగా బీసీలు ఉన్న అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని వారి యొక్క జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు పొందినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బాలగోని బాలరాజు గౌడ్ కుందారం గణేశచారి అయిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే

- జాజుల లింగంగౌడ్





**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** ఏప్రిల్ 2న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల పోరు గర్జనకు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైలులో ఢిల్లీ బయలుదేరినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని యధావిధిగా పార్లమెంట్లో చట్టం చేయాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లింగంగౌడ్ పేర్కొన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో మొదటి నుంచి అన్యాయం జరుగుతునే ఉందని అన్నారు. ఒక బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు న్యాయం జరగట్లేదని విచారం వ్యక్తం చేశారు. ఢిల్లీకీ బయలుదేరిన వారిలో కుల్కచర్ల శ్రీనివాస్, పానుగంటి విజయ్, బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, జ్వాలా వెంకటేశ్వర్లు, ఎస్పీ నాయుడు, చేగొండి మురళి యాదవ్, నక్క నాగరాజు, కవిత, యాదగిరి, శీను చిలుకూరి రాజేష్ ,హరితేజ ,కృష్ణ తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి దట్టి కట్టి సాదర స్వాగతం పలికిన మొహమ్మద్ రఫీక్



**హయత్ నగర్ వెలుతురు మార్చి 31:** రంజాన్ పండుగ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ లోని హయత్ బక్షి బేగం మస్జిద్ కు విచ్చేసిన ఎల్.బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారికి దట్టి కట్టి సాదర స్వాగతం పలికిన హయత్ నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్

## రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక..

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి మార్చి 31 వెలుతురు:** రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలో గల ఈద్గా లో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి ముఖ్య అతిధిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం డివిజన్ లోని ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఏప్రిల్ 6 నుంచి 12 వరకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు

తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 31:** కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ,రాజ్యసభ సభ్యులు డాక్టర్.కె. లక్ష్మణ్ , ఎంపీ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ , రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ , సంఘటన మంత్రి చంద్రశేఖర్, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంస్థాగతమైన అంశాలతో పాటు ముఖ్యమైన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది. ఏప్రిల్ 6న బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6 నుంచి 12 తారీఖు వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగింది. ఏప్రిల్ 6న రాష్ట్రంలోని అన్ని బూత్ లలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపడుతామని కాసం తెలిపారు కేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి మొదలు అన్ని జిల్లా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు, ఏప్రిల్ 8, 9 తేదీల్లో మండలాల వారీగా క్రియాశీలక కార్యకర్తల సమ్మేళనాలు నిర్వహిస్తాం. ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్ ఛలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలునిర్వహిస్తాం. స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం, బస్తీలు, గ్రామాల్లో పబ్లిక్ మీటింగ్ నిర్వహిస్తాం. కార్యకర్తల ఇండ్లపై జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తాం. ఏప్రిల్ 14 నుంచి అంబేద్కర్ విగ్రహాల వద్ద స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తామని వేంకటేశ్వర్లు చెప్పారు ఏప్రిల్ 15, 16న జిల్లా స్థాయిలో చర్చా వేదికలు నిర్వహిస్తాం. అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ అవమానించింది.. బిజెపి గౌరవించిన అంశంపై చర్చా వేదికలు జరుపుతామనీ ఆయన అన్నారు ,అలాగే వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జనజాగరణ కార్యక్రమాలు, అటల్ జీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనాలు, విద్యావంతులు, మేధావులు, శాస్త్రజ్ఞులు, పూర్వ సైనికులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు రాష్ట్రంలో 40.78 లక్షల బిజెపి సభ్యత్వ నమోదు జరిగింది. ఇది శుభపరిణామం. 45 వేల క్రియాశీల సభ్యత్వం జరిగింది. 22 వేల బూత్ కమిటీలు పూర్తయ్యాయనీ కాసం చెప్పారు,15 ఏప్రిల్ వరకు మొత్తం బూత్ కమిటీల నియామక ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. రానున్న రోజుల్లో కేంద్ర పథకాల ద్వారా లబ్ధి గురించి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీల గురించి జనజాగరణ నిర్వహిస్తాం. ముఖ్యంగా రైతుల సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు ,అకాల వర్షాలతో 10 లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో హింస పెరిగింది. యూనివర్సిటీ భూములు అమ్మాలని చూడటం దుర్మార్గ చర్య. ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతూ, వర్సిటీలో పోలీసులతో నిర్బందం చేసి విద్యార్థులను అరెస్టు చేసి, భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గ చర్య. భూముల అమ్మకానికి వ్యతిరేకంగా బిజెపి ఆద్వర్యంలో పోరాటం చేస్తామని కాశం తెలిపారు వక్ఫ్ బోర్డు బిల్లుపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ అంశంపై జనజాగరణ చేస్తాం. ఈ కార్యక్రమాలు అన్నింటిలో పార్టీ నాయకులందరం కలిసి పనిచేస్తామనీ కాశం వెంకటేశ్వర్లు తెలిపారు,

## పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్..

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి మార్చి 31 వెలుతురు:** మనిషిలోని ద్వేష భావాన్ని, అధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని కోరుకుంటూ స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం లందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు. ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లువిరుస్తు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్ సహాబ్, నరసింహ యాదవ్, సుంకన్న, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, శ్రీకాంత్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, అంజి రెడ్డి, మస్తాన్ రెడ్డి, నజీర్, కొమ్ము బాబు, శ్రీధర్, శేషగిరి, కళ్యాణ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ లో శ్రీ శ్రీ శ్రీ స్వామి కమలానంద భారతి ని కలిసిన ఆది జాంబావ సేన మరియు ప్రజాపతి నాయకులు



**విజయవాడ వెలుతురు మార్చి 31:** శ్రీ ఆది జాంబవ సమాజా సేవా సమితి వ్యస్థాపక అధ్యక్షులు దారివేముల శ్రీనివాస్ ప్రధానకార్యదర్శి ఆముదాలపల్లి వెంకటనర్సింహా మరియు హరికృష్ణ ఆధ్వర్యంలో విజయవాడ గన్నవరంలో గల శ్రీ శ్రీ స్వామీ కమలానంద భారతిని వారి ఆశ్రమంలో కలిసి ఏప్రిల్ 18న శ్రీశైలం దగ్గర ఉన్న దొర్నాల వద్ద ఏర్పాటు చేస్తున్న ఆది జాంబావ విగ్రహా భూమి పూజ కార్యక్రమం మరియు రామాయణం రచయిత్రి మొల్లమాంబ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా రావాలని వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాలా వాస్తవ్యులు సీతారెడ్డి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, జాంబావ బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ళ రమేష్, జాంబావ బిజెపి జిల్లా నాయకులు పారంద మహేష్, జాంబావ దోర్నాల బీజేవైఎం నాయకులు తంగిరాల అశోక్ రెడ్డి బలిజపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అల్లా బోధనలు అనుసరణీయం

- తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.ద శరథ్

**వెలుతురు, హైదరాబాద్ మార్చి 31 :** అల్లా బోధనలు అనుసరణీ యమని, సర్వ మతాల సారం మా నవత్వమేనని తెలంగాణ తెలుగుదే శం పార్టీ జాతీ య ప్రచార కార్యద ర్శి జె.దశరథ్ అన్నారు. అంబర్ పేట నియోజకవ ర్గంలో రంజాన్ పండుగను ముస్లిం లు ఘనంగా జరుపుకున్నారు. స్థా నిక ఈద్గా దర్గా, జీహెచ్ఎంసీ గ్రౌండ్ లో ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు నిర్వహిం చారు. వందలాది మంది తరలివ చ్చారు. అనంతరం పరస్పరం ఆలిం గనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. నియోజకవర్గంలో ని కాచిగూడ, గోల్నాక, అంబర్ పేట తదితర ప్రాంతాలలో జరిగిన వేడు కల్లో జె.దశరథ్ పాల్గొని అలయ్ బలయ్ తీసుకుని ముస్లిం సోదరుల కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. రంజాన్, ఈద్ మిలాప్ పండు గలు మత సామరస్యానికి ప్రతీక అన్నారు. నెల రోజల పా టు ఎంతో నిష్టతో ఉపవాస దీక్షలు చేస్తారన్నా రు. ఈ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ మసీదుల వద్ద పో లీసులు పటిష్ట బందోబస్తు ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్ బా య్, మహ్మ ద్ పాషా గౌస్ ఉద్దీన్, భ వానీ శ్రీనివాస్, తెలుగు దేశం పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత...



**కూకట్ పల్లి మార్చి 31 వెలుతురు:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్లమ్మబండ ఈద్గా లో మైనారిటీ మత పెద్దల తోపాటు యువకులను ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత సోమవారం ముస్లిం సోదరుల ఇంటివద్ద కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన ఆకాంక్షించారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



**కూకట్ పల్లి మార్చి 31 వెలుతురు:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో మూసాపేట డివిజన్ చున్ను పాషా, అల్లపూర్ డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్ పిలుపు మేరకు సోమవారం టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి. బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఓబీసీ సెల్ చైర్మన్ తూము వినయ్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకన్న, దేవ సహాయం రవి, మస్తాన్ రెడ్డి, బాలరాజు, నరసింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్, శేఖర్, కొమ్ము బాబురావు, శ్రీధర్ చారి,రామకృష్ణ రెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్ల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం..

- దేశంలో మరక్కడా లేని పథకం పేదోళ్లకు సన్న బియ్యం
- పేదోళ్లను శ్రీమంతుల దరి చేర్చిన సీఎం రేవంత్ రెడ్డి..
- ప్రజా ప్రభుత్వ సన్న బియ్యం పథకం ప్రజలకు వివరించాలి
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి..

**కూకట్ పల్లి మార్చి 31 వెలుతురు:**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదోళ్ల పక్షపాతి ప్రభుత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సన్న బియ్యం పథకం నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో సోమవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుదారులకు ఇచ్చే దొడ్డు బియ్యం కు బదులు సన్న బియ్యం పంపిణీ చేసి శ్రీమంతులు తినే సన్న బియ్యం.. ఇకపై పేదలూ సైతం తింటారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉగాది పండగ రోజు ఈ పథకం ప్రారంభించడం ఆయన సంతోషంగా ఉందన్నారు.

# ఈటల సమక్షంలో బీజేపీ లో చేరిన పలువురు ప్రముఖులు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 31:** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏళ్ళు తిరుపతి రెడ్డి అతని తనయుడు ఏళ్ళు వరప్రసాద్ రెడ్డి ( సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ ) సోమవారం నాడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో చేరారు, ఈ కార్య క్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ,జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ,ఘాట్ కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,ఈటల రాజేందర్ సమక్షంలో భారతీయ జనత పార్టీలో చేరికలు జరిగాయి ఈ జాయినింగ్ ప్రోగ్రామ్ లో శామీర్ పేట మండలం అధ్యక్షులు కొరివి క్రిష్ణ, సీనియర్ నాయకులు భావనాసి శ్రీనివాస్ , మైసయ్య, ఆల రాజి రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ హృదయ కుమార్ , మాజీ వార్డ్ సభ్యులు అశోక్ , శ్రీధర్ , పవన్ గౌడ్ , మాజీ జిల్లా బీజేవైయం ఉపాధ్యక్షులు బోయిని శివ , రాష్ట్ర బీజేవైయం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ అర్జున్ , బోడు ఉప్పల్ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజేందర్ ఆధ్వర్యంలో మరియు జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సమక్షంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పట్టుదలతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు,

## ఉద్యోగాల సాధనలో యువతకు స్ఫూర్తి ఏలే సుభాష్ చంద్ర బోస్



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 31:** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందినటువంటి ఏలే నరసింహ పారిజాతల కుమారుడు ఏలే సుభాష్ చంద్రబోస్ 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాదించాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గ్రామానికి, ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీపడుతున్నటువంటి యువకులకు స్ఫూర్తిగా నిలిచినటువంటి సుభాష్ చంద్రబోస్ నారాయణపురం యువకుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

## అంకిరెడ్డి గూడెం శివాలయం కమిటీ చైర్మన్ గా బత్తుల జంగయ్య గౌడ్



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 31 :**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామం లోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా బత్తుల జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పర్నె రామచంద్రరెడ్డి, ఒర్సు రాజు ప్రధాన కార్యదర్శి మోడపు కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి ముద్దం పెద్ద ముత్యాలు గౌడ్, కోశాధికారి కాకులారం జైపాల్ రెడ్డి సభ్యులుగా గంగిరెడ్డి జనార్దన్ రెడ్డి, బెడద జంగయ్య కురుమ, మొడెపు మహేష్ గౌడ్, పందుల మణి గౌడ్ గార్లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో రంజాన్ వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 31 :** మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఈద్గా వద్ద రంజాన్ పండుగని పురస్కరించుకొని ఈద్గా కమిటీ అధ్యక్షుడు బాబా షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నమాజ్ చేశారు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలవడానికి వివిధ రాజకీయ ప్రముఖులు ఈద్గా వద్ద కు వెళ్లి ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు . అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ తరఫున మజ్జిగ ప్యాకెట్స్ ను సరఫరా చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, రామాలయం కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, గంగారం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మార్చి 31 :** పట్టణ పరిధిలో 14 వార్డు లో జెల్లపల్లి సతీష్ జన్మదిన సందర్భంగా చిన్నారులకు, పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇలాంటి చాలా అన్నదాన కార్యక్రమాలు రెగ్యులర్గా నిర్వహిస్తున్నారు దీనికి అనేకమంది సాయి సేవ ట్రస్ట్ ద్వారా దాతలు ముందుకు వచ్చి ఎంతోమంది ఆకలి తీరుస్తున్నందున ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి సాయి గారిని పట్టణ ప్రజలు అభినందించారు.

## చేయూత పథకం కింద రూ.4000/-పెన్షన్లు , మహా లక్ష్మి పథకం రూ.2500/- అమలు చేయాలి

### అర్హులైన పేద ప్రజలనుండి బీజేపీ సభల్లో దరఖాస్తుల వెల్లువ



**సంస్థాన్ నారాయణపురం మండలం మార్చ్ 31:** మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిళ్ళపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో అర్హులైన పేద ప్రజలు అనేక అవస్థలుపడుతున్నారు. అధికారం కోసం చేయూత పథకము ద్వారా పెన్షన్ ప్రతి నెలకు రూ. 2000 నుండి రూ.4000 ఇస్తాం అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500/- అందజేస్తామని ప్రజలకు శాసనసభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. కాబట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగినది. ఈ దరఖాస్తులను మండల తహసీల్దార్ గారికి, జిల్లా కలెక్టర్ గారికి అందజేస్తాం. ఇకనైనా ప్రజలు గారడీ మాటలతో సాధ్యం కానీ హామీలు ఇచ్చే పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనగోని దేవేందర్ యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,భవనం మధుసూదన్ రెడ్డి,తంగెల్ల సత్తయ్య,భాస్కర నరసింహా గౌడ్,వంగరి రఘు,జక్కర్తి బిక్షపతి,ఉప్కాగుల గిరిబాబు గౌడ్,నర్రి నర్సింహా,ఆత్కూరి రాములు,సూరపల్లి శివాజీ,జక్కర్తి నర్సింహా,మెరుగు సైదులు,బండ లింగస్వామి,పులకరం లింగస్వామి, పర్సబోయిన బుగ్గ రాములు, ఆత్కూరి గిరి,పులకరం రామకృష్ణ,కుక్కల వెంకటేష్, నవీన్ చారీ,జక్కర్తి నాని తదితరులు పాల్గొనడం జరిగింది.

## వివేకానందుడి స్ఫూర్తితో ఏలే సుభాష్ ఉద్యోగాల సాధన



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 31:** వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ అధ్యర్యంలో వివేకానంద యువ కేంద్ర సీనియర్ సభ్యుడు ఏలే నరసింహ పారిజాత ల కుమారుడు సుభాష్ చంద్రబోస్ ను సన్మానించినారు. వివేకానందుని స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధన చేసినందుకు అభినందించారు. పల్లెల్లో ఉన్న యువత పట్టుదలతో సాధన చేసి ఉద్యోగాలు సాధించాలని కోరారు. యువకులు వ్యసనాలకు బానిస కాకూడదని విద్యతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చునని తెలిపారు. నేటి యువతకు ఉద్యోగాల సాధనలో సుభాష్ స్ఫూర్తి అని రాపర్తి వెంకటేష్ గౌడ్ తెలిపారు. మాజీ అధ్యక్షుడు రాసాల యాదయ్య సాగర్, ఉపాధ్యక్షులు సురేపల్లి వెంకటేష్,గొల్లూరి యాదగిరి సాగర్,సీనియర్ సభ్యులు వంగరి రఘు, సురేపల్లి జవహర్, పేర రమేష్, ఉప్కాగుల గిరిబాబు, కోగోరి శ్రవణ్ కుమార్, నార్సింగ్ రమేష్, చింతకింది మహేష్,నాగరాజ్,గొల్లూర్ సందీప్, గోల్లూరి సాయికుమార్,వంగరి వర్షిత్, హనుమంత్,అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళాకారుల సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 31 :** పట్టణ పరిధి గ్రామ ఖచ్చిరు వద్ద ఉగాది రోజున గ్రామీణ కళాకారుల సేవా సమితి దశమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై శ్రీ లక్ష్మీనారాయణ యక్షగానము బృందం వెంకిర్యాల, శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూ అద్భుతంగా తెల్లవారుజామున వరకు సుమారు పదిగంటలు నిర్విరామంగా ప్రదర్శించారు ఆ తర్వాత భజన కార్యక్రమాలు చిన్నారులచే కూచిపూడి నృత్యం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు తదుపరి వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్, సమితి వ్యవస్థాపక సభ్యులు మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, సమితి అధ్యక్షులు గ్యార కృష్ణయ్య, సమితి ప్రతినిధులు ఎరుకల మల్లేశం గౌడ్, దొడ్డి రాములు, బడుగు శ్రీరాములు, బాలరాజు, మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, బొంగు జంగయ్య గౌడ్, ఉబ్బు వెంకటయ్య, డాక్టర్ సుధీర్, జెల్లా రామదాస్, బొబ్బిళ్ళ మురళి, ముత్యాల భూపాల్ రెడ్డి వీసం చంద్రారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రాచీన కళలను కాపాడుకోవాలి



**వెలుతురు,సిటీ కల్చరల్,మార్చి 31:** ప్రాచీన కళలను కాపాడుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ప లువురు వక్తలు అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సంచ లన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యం లో వసంతోత్సవం పేరిట కూచిపూ డి నృత్య ప్రదర్శనలు ఈసీఐఎల్ లోని కళ్యాణ్ హంపి థియేటర్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ము ఖ్య అతిధులుగా సంస్కార భారతి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ డాక్టర్ కేవివి శర్మ, సంస్థ అధ్యక్షు రాలు పద్మ కళ్యాణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వ హిస్తూ కళలు ,కళాకారులను ప్రో త్సహించడం అభినందనీయమ న్నారు. ఉగాది పండుగ అందరికీ సుఖశాంతులను కలగజేయాలని ఆకాంక్షించారు. సభకు ముందు క ళాకారులు ప్రదర్శించిన పలు సంగీ త, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. బ్రహ్మశ్రీ సంతోష్ శర్మ ఆధ్వ ర్యంలో పంచాంగ శ్రవణం చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో గెలిపొందిన విజేతలకు ట్రోఫీని అందించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు మార్చి 31:** ఉగాది పండుగ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని చంద్ర నగర్ బస్తీ వాళు బీజేందర్ అండ్ టీం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నాలుగు టీం మరియు ఆరు మ్యాచ్లు ఆడడం జరిగింది. చివరిగా ఫైనల్ లో రెండు టీం లో పోటీపడి విజేతలకు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ చేతుల మీదుగా ట్రోఫీని అందించడం జరిగింది.

## దేశ భక్తి దైవ భక్తి పెరగాలి అంటే ఆర్.ఎస్.ఎస్ శాఖ కోసం గంట కేటాయించాలి.





**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్31:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జైహింద్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మహారాణా ప్రతాప్ సింగ్ శాఖ వార్షికోత్సవం, ఉగాది ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి శ్రీ శ్రీ శంకరానంద స్వామి గారు మాట్లాడుతూ సనాతన ధర్మం యొక్క గొప్పతనం హిందూ పండుగలు విశిష్టత గురించి వివరించడం జరిగింది. ముఖ్య వక్తగా వచ్చినటువంటి మోటే సుధాకర్(యాదాద్రి భువనగిరి జిల్లా సహ్ శారీరక్ ప్రముక్) మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్క గ్రామంలో శాఖ ప్రారంభించాలి శరీరాన్ని కాపాడుకోవడం , దేశభక్తిని పెంచుకోవాలి. భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ శాఖలో ఒక గంట సమయం కేటాయించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల ప్రజలు ,స్వయంసేవకులు, పూర్వ స్వయం సేవకులు పాల్గొన్నారు.

## అయ్యో రైతన్న నీకు ఎన్ని కష్టాలు

- నీటి ట్యాంకులతో పొలానికి నీరు సరఫరా చేస్తున్న మోటే నరేష్ యువరైతు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31** మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన యువరైతు మోటే నరేష్ తన పంట పొలం నీరు లేక ఎండిపోవడం చూసి చలించి,న ఒక్కొక్క ట్యాంకు సుమారు 1000 రూపాయల ఖర్చుతో ప్రతిరోజు వేల రూపాయల ఖర్చు చేసి తన పంట పొలాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. గ్రామంలో మూడు ప్రధాన కాలువలు ఉన్న ఆ మూడు కలవల ద్వారా నీరు రాక గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటుపోయి ఉన్న బోరు ఎండిపోయి లక్షల రూపాయల ఖర్చు చేసి అయినా సరే, అప్పు అయినా బువ్వ పెట్టే భూమాతను వరి పొలాన్ని కాపాడుకోవాలని ప్రయత్నంతో, అప్పుచేసి తన పంట పొలాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు గవర్నమెంట్ ఇప్పటికైనా కళ్లు తెరిచి ధర్మారెడ్డి పిల్లాయిపల్లి ప్రాణహిత చేవెళ్ల కాలువలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి తక్షణమే నీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేడు యాదగిరిగుట్టకు మంత్రి కోమటిరెడ్డి రాక

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న మంత్రి
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఖరారైన మంత్రి కోమటిరెడ్డి పర్యటన

( పుట్ట హనుమంత్ )

**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్ , ( మార్చి 31 )**

రాష్ట్ర రోడ్లు , భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం రేషన్ షాప్ ల ద్వారా పేదలకు అందించే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి ప్రారంభించనున్నారు. ఈ మేరకు మంత్రి పర్యటన ఖరారైంది . ఉమ్మడి నల్గొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. మంగళవారం ఉదయం మంత్రి కోమటిరెడ్డి తన నివాసం నుండి బయలుదేరి బేగంపేట ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. అక్కడినుండి హెలికాప్టర్ లో



ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కనగల్ మండలం జి ఎడవెల్లి గ్రామానికి చేరుకొని అక్కడ పేదలకు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఐకెపి సెంటర్ తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నారు . అక్కడినుండి మధ్యాహ్నం యాదగిరిగుట్టకు హెలికాప్టర్లో చేరుకుంటారు. యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించనున్నారు అదేవిధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడనున్నారు. ఆ తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని దేవస్థానం ప్రేసిడెన్షియల్ సూట్ లో అధికారులతో సమావేశం కానున్నారు. కాగా మంత్రి పర్యటన కోసం అధికారులు కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు . రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొననుండటంతో అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 06 వ వార్డుకి చెందిన పొడుపుగంటి వేణుగోపాల్ రావు అనారోగ్యంతో మరణించగా, వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రామన్నపేట మండలం లక్ష్మపురం గ్రామానికి చెందిన కలిమేర శేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పోలీసుల దాడి అప్రజాస్వామికం

- యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి.
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 31**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి వేలాన్ని ఆపాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడి అప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తెలిపారు. పరిపాలన నడపడానికి డబ్బులు సరిపోవడం లేదని విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల భూములను వేలం వేయడం హేయమైన చర్య అని దీన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వందలాది బుడోజర్లతో పచ్చని అడవిని నాశనంచేసి కార్పొరేట్లకు కట్టబెడితే విద్యార్థులు ఊరుకోరని అన్నారు.ఓవైపు తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ కేంద్రమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో, విద్యార్థుల నిరసన కార్యక్రమాలకు అనుమతించకుండా మరోవైపు సెంట్రల్ యూనివర్సిటీలో భూములను అమ్మడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని. ఆరు గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం అని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ సర్కార్ ప్రజాస్వామ్యతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులపై కిరాతకంగా దాడి చేసి పోలీసులను ప్రయోగించడం సరైంది కాదని వెంటనే భూముల వేలాన్ని ఆపాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల శివకుమార్, అజయ్ బత్తిని సందీప్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం





**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 31.**

మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట మండలం బుజరాన్ పల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవన కార్యక్రమాన్ని పురోహితులు కృష్ణ పంతులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆలయం చేరుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగించారు. విశ్వ వసు సంవత్సర ప్రారంభ ప్రాముఖ్యతను పురోహితులు భక్తులకు వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఆదివారం మధ్య మాంసములకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆదివారం చాలా ప్రాముఖ్యతమైన రోజుని ఈ రోజున భక్తి భావం పెంచుకుంటే అందరికీ అన్ని శుభాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో పంచాంగ శ్రవణం

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 31 .**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద గల మార్కండేయ ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవన కార్యక్రమాన్ని పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆలయం చేరుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగించారు. విశ్వ వసు సంవత్సర ప్రారంభ ప్రాముఖ్యతను పురోహితులు భక్తులకు వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఆదివారం మధ్య మాంసములకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆదివారం చాలా ప్రాముఖ్యతమైన రోజుని ఈ రోజున భక్తి భావం పెంచుకుంటే అందరికీ అన్ని శుభాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్కండేయుడికి బిల్వాభిషేకం మార్కండేయని ఆలయంలో చంద్రమౌళీశ్వరుడికి సోమవారం బిల్వాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించగా, అనంతరం భక్తులచే మహా అభిషేకం, మహా హారతి కార్యక్రమాలు చేపట్టారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం బ్రహ్మశ్రీ గురురాజు శర్మ శిల్ప దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో స్టిగ్మా రెడక్షన్ పై అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన

\- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్.

**మెదక్ జిల్లా వెలుతురు మార్చి 31:**

స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్టులో భాగంగా శివంపేట రైతు వేదికలో స్టిగ్మా రెడక్షన్పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. “స్కోప్” ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో హెచ్.ఐ.వి ఎయిడ్స్ నివారణకు అవసరమైన సమాచారము, పరిజ్ఞానము, నైపుణ్యాలతో ప్రమాదకరమైన ప్రవర్తన గల వ్యక్తులు, వ్యాప్తి అవకాశాలు ఉన్న స్త్రీ, పురుషుల దగ్గరకు వెళ్లి వారిలో ప్రమాదకర ప్రవర్తనలను తగ్గించడము ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశము. హెచ్.ఐ.వి వ్యాపించే మార్గాలు: 1)అరక్షిత లైంగిక సంబంధాలు,2) కలుషిత సూదులు, సిరంజులు,3) కలుషిత రక్త మార్పిడి, 4)హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాపిస్తుంది. హెచ్.ఐ.వి ఈ విధంగా వ్యాపించదు: 1).హెచ్.ఐ.వి సోకిన వారితో కలిసి భోజనం చేయడం వల్ల, 2).హెచ్.ఐ.వి సోకిన వారితో కలిసి జీవించడం వల్ల, 3).దోమకాటు, మరుగుదొడ్ల వల్ల వ్యాపించదు. సుఖ వ్యాధుల లక్షణాలు: 1) యోని నుండి శ్రావణ (తెల్లబట్ట ), 2).పొత్తి కడుపులో నొప్పి (ఆడవారిలో), 3). జననాంగం ప్రదేశంలో పొక్కులు పుల్లు, గడ్డలు, 4). జననాంగం ప్రదేశాలలో దురద నొప్పి లేదా మంట, 5). పురుషాంగం నుండి శ్రావణము లేదా చీము కారుట, 6). వాపు ఉచిత చికిత్సకు దగ్గరలో గల సురక్షిత క్లినిక్, ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి నివారించవచ్చును అని డాక్టర్ పవన్ కుమార్ వివరించడం జరిగింది.

హెచ్.ఐ.వి సోకిన వ్యక్తికి ఏ. ఆర్. టి సేవలు అందుబాటులో ఉన్నవి. హెచ్.ఐ.వితో జీవించవచ్చు, ఆరోగ్యంగా ఉండవచ్చు, ఏ.ఆర్టి మందులు క్రమం తప్పకుండా జీవితకాలం వాడాలి. ఏ. ఆర్. టి మందులతో జీవితకాలం పొడిగించవచ్చు, ఏ .ఆర్ .టి మందుల వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఏ .ఆర్.



టి మందులు ఉపయోగించి హెచ్.ఐ.వి సోకినవారు క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిడిఫోర్ పరీక్షలు చేయించుకోవాలి. సంవత్సరం ఒకసారి వైరల్ లోడు చేయించుకోవాలి.

ఈ కార్యక్రమంలో “స్కోప్ – సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె .ఉప్పలయ్య, శివంపేట ఏఎస్ఐ సైదులు, ఐ సి టి సి కౌన్సిలర్ ధనశ్రీ పాల్గొన్నారు. ఈ వ్యాధి అన్నది అంటువ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి మాత్రమే కాబట్టి ఈ వ్యాధి వచ్చిన వారితో కలిసిమెలిసి ఉన్నంత మాత్రాన ఎదుటి వారికి రాదు. కాబట్టి మీరు అందరూ వీరి పట్ల వివక్షత చూయించకూడదు ఎయిడ్స్ ను ద్వేషిద్దాం, ఎయిడ్స్ వచ్చినటువంటి వ్యక్తులను ఆదరించి ప్రేమించడం వారి యొక్క జీవన విధానాన్ని పొడిగించేటట్లు మనము మనో ధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉప్పలయ్య చెప్పినారు. ఈ కార్యక్రమములో సూపర్వైజర్లు, జ్యోతి, లింకు వర్కర్లు లక్ష్మి సుజాత, మంజుల, ప్రభాకర్, ఉమారాణి, ల్యాబ్ టెక్నీషియన్ నరసింహ, శివంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, గ్రామ సమైక్య వివో లీడర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఉమెన్ ఎంపవర్మెంటు అకౌంటెంట్ రమేష్, పి ఎల్ హెచ్ ఐ వాళ్ళు ,గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు, గ్రామ లింకు వర్కర్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. స్కోప్ స్వచ్ఛంద సంస్థ





ఉమ్మడి మెదక్ జిల్లాలో 100 గ్రామాలలో పనిచేయడం జరుగుతున్నది. ఈ గ్రామాలలో లింక్ వర్కర్ ప్రతి వారంలో ఒకసారి వెళ్లి గ్రామంలో ఉండబడినటువంటి హెచ్.ఐ.వి బారిన పడడానికి అవకాశం ఉన్న వారందరికీ కండోమ్ డిస్ట్రిబ్యూషన్ చేసి వారిని ఆరు నెలలకు ఒకసారి హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి ఆరోగ్యంగా ఉండడానికి పాటుపడుతున్నారు.

## శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో ఘనంగా ఉగాది సంబరాలు



**జహీరాబాద్ వెలుతురు మార్చి 31:**

సనాతన భారతీయ నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వసంత ఋతువు ఆగమనం శ్రీ విశ్వా వసు నామ సంవత్సరచైత్ర మాసం తొలి పాడ్యమి ఆదివారం ఉగాది పర్వదినాన శ్రీ భక్త మార్కండేశ్వర మందిర ప్రాంగణంలో వేణుభట్ పంతులుచే పంచాంగ శ్రవణము, షడ్రుచులతో తయారుచేసిన పచ్చడి సేవించిన తదుపరి జహీరాబాద్ పట్టణ పద్మశాలి అధ్యక్షులు గడ్డం జనార్దన్ ప్రసంగిస్తూ పద్మశాలి కుటుంబ సభ్యులకు విశ్వా వసునామ సంవత్సర ఉగాది పండగ పర్వదినశుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంవత్సరము అందరికీ అన్నీ శుభాలే జరగాలని కోరారు . పెగడ రాములు, బండారి ప్రమోద్, తబలిస్ట్ పెంటయ్య ఆధ్వర్యంలో కోలాట కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ ,ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్, కోశాధికారి గడ్డం నాందేవ్, పద్మ రమేష్, కనుకుంట్ల నర్సింహులు, కొండా శివరాజ్, ఒగ్గు విట్టల్, దోమల పండరి, బండారి సుదర్శన్, బండారి సుధీర్, కొడపాక నాగరాజు, మరెల్లి వెంకటయ్య, బి జ్జాదశరథ, గూడ జగన్, కోస్గి ప్రభు, జట్ల శివకుమార్, గుండ్ల మల్లయ్య, సగ్గం విట్టల్, గాజుల రామలింగం, గడ్డం పాండు, గద్దె వెంకటేశం, పండాల్ కృష్ణ , కర్దాస్ పవన్ కుమార్, మాడిశెట్టి జగదీష్, పద్మశాలి మహిళా మణులు గడ్డం ప్రభావతి, గడ్డం సరిత, వీరమని గుప్త, కర్దాస్ కళావతి, నీలి సంధ్య, సోమ రుక్మిణి, ఎలుగొండఊర్మిళ, పండాల సుప్రియ, లతిక,కుల బాంధవులు పండాల ప్రభు, పండాల సురేష్, గాజుల విట్టల్, అప్పం పండరి, నామాల సునీల్, మరెల్లి మధు, పద్మ సుధీర్, కర్దాస్ శ్రీనివాస్, కర్దాస్ కిరణ్ , కైరం కొండ సతీష్, గద్దె నరసింహులు, బండి వెంకట్, మేనేజర్ నీలిరాజేశ్, దైవంశెట్టి సామల పండరి తదితరులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బెల్లంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31**

రంజాన్ పండుగను బెల్లంపల్లిలో ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అశోక్ నగర్ ఈద్గాలో, ముస్లిం సోదరులు, కొత్త వస్త్రాలు ధరించి, భక్తిశ్రద్ధలతో, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆలింగనాలు చేసుకుంటూ, రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం కొందరు ముస్లిం సోదరులు బీద కుటుంబాల వారికి, నగదు రూపేనా, వస్తురూపమైన, ఆర్థిక సహాయాన్ని అందించగా, మరికొందరు అక్కడికి వచ్చిన ముస్లిం సోదరులకు, పిల్లలకు, వృద్ధులకు, దప్పిక తీర్చేందుకు, తాజ్ బాబా సేవాసమితి వారు రస్నా, పానీయాలు సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఏసిపి రవికుమార్, వన్ టౌన్ సీఐ దేవయ్య, వారి సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి కార్యక్రమం అయ్యేంతవరకు వేచి ఉన్నారు, పనిలో పనిగా విధులు నిర్వహిస్తూనే ముస్లిం సోదరులకు రస్నా పానీయాలను పోస్తూ, వారి దప్పికను తీర్చారు. ఏసిపి రవికుమార్ చేసిన సేవలకు ముస్లిం సోదరులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అశోక్ నగర్ ఈద్గా వద్దకు వచ్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ, మిత్రులకు, నాయకులకు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు, మాట్లాడుతూ, రంజాన్ పండుగ అనేది, హిందువులు, ముస్లింలు, స్నేహం, ప్రేమ, ఆప్యాయతగా, కలిసిమెలిసి ఉండడానికి దోహదపడుతుందని, 30 రోజులపాటు నియమనిష్టలతో ఉపవాసాలు చేసి పండుగని నిర్వహించుకుంటామని, హిందూ ముస్లిం భాయి భాయి గా కలిసిమెలిసి ఉండేందుకు ఈ రంజాన్ పండుగ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముస్లిం సోదరులు, హిందూ మిత్రులను వారి వారి ఇండ్లకు పిలిపించుకొని, స్వీట్లు, సేమియా, బిరియానీలు, తినిపించి, వారి అభిమానాన్ని చాటుకున్నారు.



# కురుమ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ
- దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి
- శ్రీ బీరప్ప స్వామి దేవాలయం లో కురుమ సంఘం సభ్యత్వం పెద్ద ఎత్తున ప్రారంభించిన రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ







**ఉప్పల్ వెలుతురు మార్చి 31:**
ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయం లో కురుమ సంఘం సభ్యత్వం పెద్ద ఎత్తున ప్రారంభించిన రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కురుమ సంఘం ఎన్నికలలో అందరూ ఐక్యంగా ఉండి రాష్ట్ర ఎన్నికలలో పాల్గొనుటకు కురుమ కులజులందరూ సంఘ సభ్యత్వం పెద్ద ఎత్తున చేయించాలని, మన ఐక్యతను చాటాలని గొరిగే రమేష్ పిలుపు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ,ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ మాట్లాడుతూ కురుమలు అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కోరారు అంతా ఐక్యంగా ఉండి కురుమ సంఘం సభ్యత్వంలో పాల్గొని రాబోయే డివిజన్ ఎన్నికలలో సభ్యత్వం తీసుకొని ఎన్నికలలో పాల్గొని జోన్,జిల్లా ,రాష్ట్ర స్థాయి ఎన్నికలలో పోటీ చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ ఉప్పల్ జోన్ లోని 10 డివిజన్లో గల అధ్యక్ష కార్యదర్శులకు సంఘ సభ్యత్వ పుస్తకాలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జోన్ లో కులాజుల అందరి సభ్యత్వం చేయించి మన సత్తా చాటాలని కోరారు. ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని డివిజన్ ఎన్నికలలో చురుకుగా పాల్గొని అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి ,సంయుక్త కార్యదర్శి, సహాయ కార్యదర్శి ,కోశాధికారి మరియు సభ్యుల ఎన్నికలలో పోటీ చేసి నామినేషన్ వేయాలని కోరారు నామినేషన్ వేసిన తర్వాత సభ్యులందరూ సహకరించి కుల ఐక్యత చాటీ మన అందరం ఒకే కుటుంబ సభ్యులం కాబట్టి మన అందరం ఏకాభిప్రాయానికి వచ్చి ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరారు. గొరిగే బక్కయ్య కురుమ జ్ఞాపకార్థంగా రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ ,కురుమ విద్యార్థుల శిక్షణ కోసం ఉప్పల్ కురుమ సంఘానికి డెల్ కంప్యూటర్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప్పల్ జోన్ ఉపాధ్యక్షులు బెల్లం గట్టయ్య కురుమ, గొరిగేపెద్ద మల్లేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలుకురుమ, గోపు సదానంద్ కురుమ, కొల్లు బాలరాజు కురుమ,సంయుక్త కార్యదర్శి కొంౖడ హనుమంతు కురుమ . ఉప్పల్ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ వెలుగు గుట్ట దేవాలయ చైర్మన్ జన్నీ రఘు కురుమ, మహిళా అధ్యక్షురాలు బండారి మంజుల కురుమ జనరల్ సెక్రటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ, మోటే నరసింహ కురుమ సాగ పెంటయ్య కురుమ రావుల జంగయ్య కురుమ బాలం బిక్షపతి కురుమ శీతాల వీరస్వామి కురుమ బొడ్డు నాగమల్లయ్య కురుమా నోముల మైసయ్య కురుమ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ కమలాకర్ కురుమ డాక్టర్ బర్ల మహేందర్ కురుమ జోన్ యూత్ ప్రెసిడెంట్ భూమండ్ల శ్రీశైలం కురుమ. ప్రచార కార్యదర్శి కర్రే శ్రీనివాస్ కురుమ యూత్ మాజీ అధ్యక్షులు గొరిగే ఐలేష్ కురుమ కోరే నాగేష్ కురుమ. మేకల జ్ఞానేశ్వర్ కురుమ కోశిక సత్యనారాయణ కురుమ కంచర్ల పరుశురాం కురుమ చిందాల శ్రీశైలం కురుమ బట్కిరి చంద్రశేఖర్ బర్ల బాల్ రాజ్ కురుమ. అడ్వకేట్. గొరిగే దేవేందర్ కురుమ అడ్వకేట్ బచ్చ శివకుమార్ కురుమ గుంటి అయిలయ్య ,కనక య్య కురుమ చర్లపెల్లి కృష్ణ కురుమ బండ వెంకటేష్ కురుమ మరాటి బాలరాజ్ కురుమ కర్రే నారాయణ కురుమ పాల్గొన్నారు ఏప్రిల్ 3 వ .తేదీ రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఉప్పల్ జోన్ లోని కురుమ కులజులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# 2న ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా

- 42శాతం రిజర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ధర్నా కోసం ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు.తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది. బీసీ సంక్షేమ సంఘాలతో కలిసి మహాధర్నా చేపట్టి, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేసింది.

# పంచ రుతులతో ఉగాది

*మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉగాది సందర్భంగా కిటకిటలాడిన ఆలయాలు*

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31**
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల కొమరం భీమ్ ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అర్చకులతో పంచాంగం చూపించుకున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఉగాది బూరెలు చేయించి ఐదు రకాల వేప మామిడి చింత ఉప్పు కారంతో పచ్చడ తయారుచేసి భక్తులకు అందించారు.


ఉగాది ప్రత్యేకత

ఉగాది ప్రాముఖ్యంచైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని



నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేసాడన్నది పెద్దల భావన. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన దినం కారణంగా ఈ పండుగ ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరొక గాథ."ఉగాది",, "యుగాది" అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. "ఉగ" అనగా నక్షత్ర గమనం. నక్షత్రగమనానికి 'ఆది' 'ఉగాది'.అంటే సృష్టి ఆరంభమైనదినమే "ఉగాది". 'యుగము' అనగా ద్వయము లేక జంట అని కూడా అర్ధము. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది (సంవత్సరాది) యుగాది అయింది. యుగాది శబ్దానికి ప్రతిరూపమైన ఉగాదిగా వ్యవహృతమైనది.

ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పడ్వాగా నూ, తమిళులు పుత్తాండు అనే పేరుతో, మలయాళీలు విషు అనే పేరుతోను, సిక్కులు వైశాఖీ గానూ, బెంగాలీలు పాయ్‌లా




బైశాఖ్ గానూ జరుపుకుంటారు. ఈ రోజున వేపపువ్వు పచ్చడి, పంచాంగ శ్రవణము, మిత్రదర్శనము, ఆర్యపూజనము, గోపూజ, ఏరువాక అనబడే ఆచారాలు పాటిస్తారు. తెలుగు వారి నూతన సంవత్సరం కూడా ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. అందుకే దీన్ని తెలుగు వారి తొలి పండుగ అంటారు. ఈ పవిత్రమైన రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఉదయాన్నే తలస్నానం చేసి, ఇంటిని మామిడాకులతో అలంకరించి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు.

# నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతగా రాజీవ్ యువ వికాసం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31**
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర



ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి వివిధ రంగాలలో వారు రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వీలైనంత ఎక్కువ మంది అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందని అన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. 50 వేల రూపాయల లోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, 1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని, రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ / మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో అందించాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దినపత్రికలు, ప్రసార సాధనాల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, జిల్లాలో అర్హత గల వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాల జారీలో సంబంధిత తహసిల్దార్ల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో ఘనంగా రంజాన్ పండుగ

- దర్గాల దగ్గర ముస్లింల అలైబలైలు
- రంజాన్ విశిష్టతలు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31**
రంజాన్, లేదా రమదాన్ ఇస్లామీయ చంద్రమాస పంచాంగంలో తొమ్మిదవ నెల.

పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే ...రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ



నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం ఖురాన్ ప్రకారం రమదాన్ నెలలో విధిగా ఆచరించవలసిన



నియమం ' ఉపవాసం' . ఈ ఉపవాసాన్ని పార్సీ భాషలో ' రోజా ' అని అంటారు. "సౌమ్" అని అరబ్బీ లో పిలుస్తారు. ఈ ఉపవాస విధిని గురించి దివ్యఖురాన్ గ్రంథం .

విశ్వాసులారా! గత దైవ ప్రవక్తలను అనుసరించే వారికి ఎలా ఉపవాసాలు విధిగా నిర్ణయించబడ్డాయో... అలాగే మీలో భయభక్తులు జనించిడానికి అదేవిధంగా ఇప్పుడు మీకు కూడా ఉపవాసలు నిర్ణయించబడ్డాయి' అని పేర్కొంది.

భారతదేశంలో ముస్లింలు రాత్రి నిద్రపోయి తెల్లవారి నాలుగు గంటలకు లేచి ఉపవాసం కొరకు సహరి (భోజనం) చేస్తారు.గల్ఫ్ దేశాల్లో రాత్రంతా తింటూ తెల్లవారు ఝామున నమాజ్ చదివి పడుకుంటారు. "రమదాన్" నెల మొత్తం రెస్టారెంట్లు రోజంతా మూసివేస్తారు. బహిరంగంగా తినకూడదని, తాగకూడదని హెచ్చరికలుంటాయి. దుబాయిలోని ఏకైక హిందూ దేవాలయమైన కృష్ణ మందిరంలో భక్తులకు ప్రసాదాన్ని రమదాన్ నెలలో ఇఫ్తార్ వేళల తర్వాతే ఇస్తారు.అరబ్బులు గల్ఫ్‌లోని అన్ని మసీదులలో రమదాన్ సందర్భంగా పౌష్టికాహారాన్ని నెలరోజుల పాటు ఉచితంగా సరఫరా చేస్తారు. బహిరంగంగా తింటూ కనిపిస్తే శిక్ష తప్పదు.

మసీదుల ముందు బిక్షాటన చేసే వారికి కాకుండా ప్రభుత్వం ఆమోదం పొందిన చారిటీలకు మాత్రమే జకాత్ సొమ్మును ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం విజ్ఞప్తి చేసినప్పటికీ బిచ్చగాళ్ల బెడద విపరీతంగా ఉంటుంది. భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, యెమన్ దేశాల నుంచి వికలాంగులైన పేదపిల్లలను ఇక్కడికి తీసుకొచ్చి వారి చేత బిక్షాటన చేయించి లాభాలు గడించడం కొన్ని యాచక ముఠాల ప్రత్యేకత. అందుకే మక్కా, మదీనా పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక వాహనాలలో బిచ్చగాళ్ల నిర్మూలన దళాలు 24 గంటలూ పనిచేస్తాయి.గల్ఫ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయుల వివరాలు పేర్కొంటూ ఈ పుణ్య మాసంలో వారికి క్షమాభిక్ష పెట్టి జైళ్ల నుంచి విడుదల చేయాల్సిందిగా ఇక్కడి రాజులకు భారతీయ దౌత్య కార్యాలయాలు ప్రత్యేక అభ్యర్థనలు చేస్తాయి. ఖురాన్‌ను కంఠస్థం చేసిన ఖైదీలను కూడా శిక్ష తగ్గించి విడుదల చేస్తారు.స్వదేశానికి వెళ్లడానికి విమానం టికెట్లకు డబ్బు లేకుండా జైళ్లలో మగ్గుతున్న భారతీయులకు మతంతో నిమిత్తం లేకుండా తమ జకాత్ సొమ్ముతో విమాన టికెట్లను అనేకమంది అరబ్బులు అందించడం విశేషం.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్,మార్చి31( వెలుతురు):**
ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి- వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు.

ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె- క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

- ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్



**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):** కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.

# యువత కోసం పవన్ తపన

- ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**విశాఖపట్టణం,మార్చి31( వెలుతురు):** యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్తరాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నరంలో లాండ్ అదర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# ఈనెల 14న పబ్లిక్‌హాలిడే




**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):** డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రదాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. కాగా అంబేద్కర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఇటీవల తీవ్ర ఘర్షణ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవు దినంగా పాటించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కాగా డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించారు. నవ భారతాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దళిత ప్రజల మనుగడ కోసం ఆయన ఏకంగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశ చరిత్రలో నూతన శకం రూపొందించారు.

# హైదరాబాద్ లో హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం



**హైదరాబాద్, మార్చి28( వెలుతురు):** రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అదే హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను కలిపే ఈ మోడల్.. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేస్తూ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుతుంది. HAM ఫ్రేమ్‌వర్క్ కింద.. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం భరిస్తుంది. మిగిలిన 60 శాతంప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూరుస్తారు. దీనిలో మొత్తం 12 వేలంకిలోమీటర్ల రోడ్లను మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను ఉపయోగిస్తున్నారు.ఈ యాప్ ద్వారా రోడ్ల సమాచారాన్ని సేకరించి.. అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. వాహనదారులకు భారం లేకుండా, టోల్ ట్యాక్స్ లేకుండా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరగనున్నాయి. మొత్తం 12 వేల కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్లు, రెండో దశలో 4,600 కిలోమీటర్లు.. మూడో దశలో 2,800 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేస్తారు.మొదటి దశలో చేపట్టే రోడ్లను గుర్తించడానికి అధికారులు ఒక యాప్‌ను ఉపయోగిస్తున్నారు. దీని ద్వారా రోడ్డు పొడవు, వెడల్పు, కల్వర్టులు, వంతెనలు, వాహనాల రాకపోకల సామర్థ్యం వంటి వివరాలను నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధారంగా ఏ రోడ్లను అభివృద్ధి చేయాలో నిర్ణయిస్తారు.మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇక్కడ ఇలా 1,110 కి.మీ. రోడ్లను గుర్తించనున్నారు. జిల్లా కేంద్రం నుంచి రాజధాని వరకు నాలుగు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా కూడా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇలాంటి 820 కి.మీ. రోడ్లను గుర్తించారు. వీటితో పాటు నేషనల్ హైవే, ముఖ్య జిల్లా రహదారుల, ఇతర జిల్లా రహదారులు లకు సంబంధించిన 10 వేల కిలోమీటర్ల రోడ్లను కూడా అభివృద్ధి చేస్తారు.ఈ రోడ్లను అభివృద్ధి చేయడం వల్ల వాహనదారులపై ఎలాంటి భారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 'టోల్ ట్యాక్స్‌లను వసూలు చేసే ప్రసక్తే లేదు' అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభలో ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. మొదటి దశ పనుల కోసం ప్రభుత్వం బడ్జెట్లో రూ.300 కోట్లను కేటాయించింది.


# కరీంనగర్‌లో వింత దొంగ

## రెండు బీరు బాటిళ్లు చోరీ




**కరీంనగర్, మార్చి28( వెలుతురు):** దొంగలు రోజు రోజుకు తెలివి మీరిపోతున్నారు. చోరీలు చాలా జాగ్రత్తగా, తెలివిగా చేస్తున్నారు. దొంతతనాలు చేసేందుకు పక్కాగా ప్లాన్లు వేసుకోవటం చూస్తుంటే ఓరి మీద తెలివి పాడుగానూ అనిపిస్తుంటుంది. చేసేది తప్పుడు పని కాబట్టి బయటికి అనరు కానీ.. కొన్ని చోరీలు చేసే విధానం, అమలు చేసే ప్లాన్లు, దొరకకుండా ఉండేందుకు తీసుకునే జాగ్రత్తలు చూస్తుంటే.. చాలా మందికి 'అబ్బ ఏం తెలివిరా నాయనా' అనిపిస్తుంటుంది. మరీ అలా అనిపించేది కాకపోయినా.. ఈ దొంగలు కూడా సావు తెలివితేటలే వాడారు ఈ చోరీలో కూడా. మరి వాళ్ల తెలివి తేటలు ఏంటో తెలియాలంటే కరీంనగర్ జిల్లాలో జరిగి వైన్ షాప్ దొంగతనం గురించి తెలుసుకోవాల్సిందే.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ వద్ద దుర్గా వైన్స్‌లో దొంగతనం జరిగింది. ఎప్పటిలాగే ఉదయం సమయంలో దుకాణం తెరవగానే.. పైకప్పుగా వేసిన రేకులకు కత్తిరించి ఉండటం చూసి.. యజమాని షాక్ అయ్యాడు. చుట్టూ చూశాడు. దొంగతనం జరిగిందని గమనించాడు. దీంతో.. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి.. అసలు విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు.. వైన్స్‌కు చేరుకున్నారు. చోరీ జరిగిన విధానాన్ని.. ఎంత సరుకు పోయిందన్న విషయాలు పరిశీలించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా.. దొంగలు ఎలా చోరీ చేశారు.. ఏమేం ఎత్తుకుపోయారు.. అసలు వాళ్లు ఎవరూ.. అన్న విషయాలు తెలుసుకునేందుకు విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే.. వైన్స్‌లో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు పరిశీలించే ప్రయత్నం చేశారు. కానీ.. దొరకకుండా ఉండేందుకు ఆ దొంగలు చేసిన పనికి పోలీసులు కూడా అవాక్కయ్యారు. ఎలాగూ.. ఈ మధ్య ఏ నేరం జరిగినా.. నిఘా నేత్రాలు నిమిషాల్లోనే నిందితులను పట్టిస్తున్నాయి. ఈ విషయాన్ని ముందుగానే గుర్తించిన దొంగలు.. మొదట ఆ నిఘా నేత్రాల మీదే ఫోకస్ చేశారు.వైన్స్ షాపులో ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ధ్వంసం చేస్తే.. వాళ్ల చోరీ దృశ్యాలు మాత్రమే రికార్డవవు.. కానీ ధ్వంసానికి ముందు వరకు రికార్డ్ చేస్తాయి కదా. ఈ లాజిక్‌ను కూడా పసిగట్టిన చోరులు.. కావాల్సిన మందుబాటిళ్లు, కౌంటర్‌లోని డబ్బుతో పాటు సీసీ కెమెరా ఫుటేజీ బాక్సులను కూడా ఎత్తుకెళ్లారు. అంతేకాదు.. పోతూ పోతూ ఇన్వర్టర్‌ను కూడా పూర్తిగా ధ్వంసం చేశారు. అయితే.. ఇంతా చేసిన దొంగలు ఎత్తుకెళ్లింది మాత్రం కేవలం రెండు బీర్ బాటిళ్లే కావడం అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది.ఇంతకూ ఎంత సరుకు ఎత్తుకెళ్లారని పోలీసులు ఆరా తీస్తే.. లోపల ఉన్న స్టాక్ మొత్తాన్ని పరిశీలించిన యజమాని షాక్ అయ్యాడు. గత రాత్రి షాప్ మూసేసేముందు రాసుకున్న లెక్కల ప్రకారం.. రెండే రెండు బీర్ బాటిళ్లు తక్కువ వస్తున్నట్టు గమనించి.. ఒకటికి రెండు సార్లు పరిశీలించి.. అదే విషయాన్ని పోలీసులకు తెలిపాడు. అయితే.. ఆ దొంగలు ఫోకస్ చేసింది మందుబాటిళ్లపై కాకుండా నగదు మీద కావటంతో.. కౌంటర్‌లో పెద్దగా డబ్బు లేకపోవటంతో.. ఫ్రస్టేషన్‌లో ఇలా చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

# 90 శాతం వడ్డీ మాఫీ... ఆస్తి పన్ను బంపర్ ఆఫర్..





**హైదరాబాద్, మార్చి28( వెలుతురు):** తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బకాయిల వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీఎస్)ను అమల్లోకి తెచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలన్నీటిని ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలను వడ్డీతో సహా చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఏడాది ఆస్తిపన్నుల్లో 90 శాతం వడ్డీ మాఫీని వర్తింపజేస్తూ మిగిలిన పన్నులను వసూలు చేయాలని సూచించింది.2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలుకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. పన్ను బకాయి దారులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేసి, ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు.రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని బకాయిదారుల ఆస్తులు సీజ్ చేసి మున్సిపల్ పరంగా సేవలను నిలిపివేస్తున్నారు. నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్లో ఓ థియేటర్, పార్క్, పలు షాపులు, ఇళ్లను సీజ్ చేశారు. సెలవు రోజుల్లో సైతం పన్నువసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయి వసూళ్ళకు హైదరాబాద్ తరహాలో వడ్డీ మాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీంతో ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వర్తింపజేసింది. ఈ పథకాన్ని మార్చి మొదటి వారంలో ప్రకటిస్తే ఇప్పటి వరకు చాలా మేరకు వడ్డీ మాపీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించేవారు. నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఐదు రోజుల గడువుతోనే ఈ వడ్డీ మాఫీ పథకాన్ని అమల్లోకి తేవడంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు నగర పాలక సంస్థలతోపాటు 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. జమ్మికుంట, హుజూరాబాద్ రెండు మున్సిపాలిటీల్లో మినహా ఎక్కడా ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు చాలా ఏళ్ళ నుంచి బకాయిపడ్డ వారు ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 52 కోట్ల రూపాయల ఆస్తిపన్నులు వసూలు కావాల్సి ఉంది.కానీ ఇప్పటివరకు కేవలం 65 శాతం సుమారు 34 కోట్ల రూపాయల మేర ఆస్తి పన్నులు వసూలయ్యాయి. మిగిలిన 18 కోట్లలో బకాయిలే ఎక్కువగా ఉండడంతో 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తేవడంతో బల్దియా ఆదాయం ఐదు కోట్ల నుంచి ఎనిమిది కోట్ల మేరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకు వడ్డీతో కలిపి ఆస్తిపన్నులు చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీలోని 30 శాతం ఆస్తిపన్ను చెల్లించినట్లుగా జమ చేయాల్సి ఉండడంతో మరో కోటి రూపాయల మేరకు ఆదాయం తగ్గవచ్చని భావిస్తున్నారు. బకాయిలపై వడ్డీ మాఫీ పథకంతో ఎక్కువగా లబ్ది పొందేది నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలేనని, మిగిలిన మున్సిపాలిటీల్లో అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా 38,654 మంది తమ ఆస్తిపన్నులను చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చినందున వెంటనే ఆస్తిపన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు చెల్లించే పన్నులతో ప్రజలకు మెరుగైన సేవలు అందించి అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉందని తెలిపారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ అధికారులు కోరుతున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లో మినహా ఏ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో ఆస్తిపనుసులు కాలేదు, కొన్నిచోట్ల 70% మరికొన్నిచోట్ల 90% వరకు పన్ను వసూలు అయింది. 100% ఆస్తిపన్ను వసూలు కావాలంటే ప్రస్తుతం ఇచ్చిన ఆస్తిపన్నులో 90శాతం వడ్డీ మాఫీ వన్ టైం సెటిల్మెంట్ ను నగర ప్రజలు స్వాగతిస్తు మరో 15 రోజుల వరకు పొడిగిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మార్చి 31 లోగా చెల్లిస్తేనే వడ్డీ మాఫీ వర్తిస్తుందంటూ గడుపు విధించారని, ఈ ఐదు రోజుల్లో 30వ తేదీన ఉగాది, 31న రంజాన్ పండుగలు ఉన్నందున వడ్డీ మాఫీ పథకాన్ని పొడగించాలని ప్రజలు కోరుతున్నారు. వడ్డీ మాఫీ గడువును పొడగిస్తేనే వంద శాతం ఆస్తిపన్ను వసూలవుతాయని, ఐదురోజుల్లో టార్గెట్ చేరుకోవడం కష్టమేనని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, మార్చి28( వెలుతురు):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25% సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు.టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

## బీఆర్ఎస్ హయాంలో అన్ని మతాలకు ప్రాధాన్యం

- ముస్లింలకు హరీశ్‌రావు రంజాన్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాలకు ప్రాధాన్యం లభించిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ గత పదేండ్లలో హిందువుల అభ్యున్నతి కోసం ఏవిధంగా పాటుపడ్డారో.. అలాగే మైనారిటీల అభ్యున్నతి కోసం కూడా అంతే పాటుపడ్డారని తెలిపారు. సిద్దిపేటలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. రంజాన్ పండుగను హిందూ, ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా చేసుకోవాలని సూచించారు. నిన్న ఉగాది పండుగ రోజు ముస్లింలు హిందువుల ఇండ్లలోకి వచ్చి బక్షాలు తిని.. ఉగాది శుభాకాంక్షలు తెలిపారని అన్నారు.సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా హిందువులు ముస్లిం సోదరులను అలయ్ బలయ్ చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి మన దేశం, రాష్ట్రం మతాలకతీతంగా సోదర భావంతో ఒకరి పండుగల్ని ఒకరు.. ఒకరి సంప్రదాయాన్ని మరొకరు గౌరవిస్తూ ఎంతో సఖ్యతతో జీవిస్తున్నారని తెలిపారు. కొన్ని శక్తులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అందరూ ఓపికతో, శాంతితో, సౌభాగ్యంతో కలిసి మెలసి ఈ దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం సోదర భావంతో అందరం కలిసి కృషి చేయాలని కోరారు.

## తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుపతి,మార్చి31( వెలుతురు):**
తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీసులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.


## వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక

- పట్టాలుమీద పడుకొని మహిళ ఆత్మహత్యాయత్నం

**తిరుపతి,మార్చి31( వెలుతురు):**
ఓ వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక ఓ మహిళ రైలు పట్టాలుమీద పడుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిత్తూరు జిల్లా కేంద్రంలోని కన్నయ్యనాయుడు కాలనీకి చెందిన ప్రియకు ముగ్గురు పిల్లలు. భర్త కూలీ పనులు చేస్తుంటే.. ప్రియ నాలుగు ఇళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లాడి స్కూల్ ఫీజు కట్టేందుకు రెండు నెలల కింద రాజా అనే వ్యక్తి నుంచి రూ.10వేలు అప్పుగా తీసుకున్నారు. ఇందుకు గానూ ప్రతివారం రూ.3వేల చొప్పున రెండు నెలలు చెల్లించారు. అయినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని రాజా వేధించాడు. ఇప్పటివరకు కట్టిన మొత్తాన్ని వడ్డీ కింద జమ చేసుకున్నానని.. అసలు రూ10వేలు ఇచ్చి తీరాల్సిందేనని ప్రియను రాజా బెదిరించాడు. డబ్బులు చెల్లించాలని ప్రియకు ఫోన్ చేసి అసభ్యంగా తిడుతూ వేధించాడు. దీంతో అవమానం భరించలేక ఆదివారం మధ్యాహ్నం నాడు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంది. మెసానిక్ మైదానం సమీపంలోని రైల్వే పట్టాలపై పడుకుంది. అయితే మరో 15 నిమిషాల్లో రైలు వస్తుందనగా.. ప్రియను గుర్తించిన జ్ఞానరాజ్ అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రియను బలవంతంగా పట్టాలపై నుంచి పక్కకు లాక్కెళ్లారు. అనంతరం ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుందో కారణాన్ని తెలుసుకున్నారు. ప్రియను వేధించిన రాజాపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని కోసం గాలింపు చేపట్టారు.

## మాజీ మంత్రి కాకాణికి మరోసారి నోటీసులు

**తిరుపతి,మార్చి31( వెలుతురు):**



పొదలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో సోమవారం విచారణకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డుమ్మా కొట్టారు. గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మంగళవారం విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని.. లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# త్వరలోనే మోడీ రిటైర్‌మెంట్

- నాయకత్వ మార్పు తప్పదు
- ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే
- మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్ రౌత్

**ముంబై,మార్చి31( వెలుతురు):**
జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది.. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీ జీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును



కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు ముందుగా తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోడీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బిజెపితో సంజయ్ రౌత్‌కు ముందునుంచి పొసగడం లేదు. ఇదికూఆ గమనించాల్సి ఉంది.

# హైదరాబాద్ కంటే గొప్పగా విశాఖ

## - మంత్రి లోకేశ్‌కుమార్

**తిరుపతి,మార్చి31( వెలుతురు):**
త్వరలోనే ఎవరూ ఊహించని విధంగా విశాఖను అన్ని రంగాల్లో హైదరాబాద్‌కంటే ముందు ఉంచుతానని మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో పర్యటినస్తున్న మంత్రి ఆర్కే బీచ్ వద్ద వరుణ్ గ్రూప్ నిర్వహిస్తున్న వరుణ్ బే సౌండ్స్ హెూటల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వరుణ్ బే సాండ్స్ హెూటల్ విశాఖకు ఐకానిక్ గా మారనుందన్నారు. విశాఖ పరిశ్రమలు, ఐటీ హబ్‌గా మార్చుతున్నామన్నారు. గడిచిన 10 నెలల్లో విశాఖకు చాలా ప్రాజెక్టులు తీసుకువచ్చామని.. రానున్న 5 సంవత్సరాల్లో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా మార్చుతామని చెప్పారు. గడిచిన 10 నెలల్లోనే విశాఖకు టీసీఎస్, మెటల్ ప్లాంట్, హైడ్రోజన్ ప్లాంట్ వంటి సమస్యను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. ' మన ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు.. స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ చేయమంటున్నారు' అని అన్నారు. ఉత్తరాంధ్రలోనే ట్రిలియన్ డాలర్ ఎకానమీని తీసుకొస్తామని గర్వంగా చెప్తున్నామని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి థాంక్స్ చెప్పాలని... 9 నెంబర్లలో లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా ఉన్న విశాఖను పదోవ స్థానానికి దించారని విమర్శలు గుప్పించారు. ఎంపీ భరత్, విశాఖ శాసనసభ్యులు దృష్టి సారించి విశాఖను 5వ లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా




నిలబెడతారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఐటీ డెస్టినేషన్‌గా మారుతుందన్నారు. విశాఖను దేశంలోనే ఐదవ ఎకనామిక్ క్యాపిటల్‌గా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని.. విశాఖను ఒక బ్రాండ్‌గా మార్చుతామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ఫలితాల్లో తనకు రాష్ట్రంలో అత్యధిక మెజార్టీల స్థానాల్లో మూడవ స్థానం వచ్చినందుకు కొంచెం బాధనిపించిందని.. కానీ మొదటి రెండు అత్యధిక మెజారిటీ స్థానాలు విశాఖకు వచ్చాయన్నారు. దీన్ని బట్టి విశాఖ ప్రజలు తమపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకున్నారని అర్థమైందన్నారు. విశాఖ అభివృద్ధి చేసి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వరుణ్ గ్రూప్ నిర్మాణం చేపడుతున్న వరుణ్ బే సాండ్స్ హెూటల్ కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు... భారతదేశంలోనే ఒక ఐకానిక్ ప్లేస్‌గా మిగులుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ వైపు పరుగులు పెడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, పర్యాటకంగా, ఐటీ పరంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబును విశాఖపట్నం ఎయిర్‌పోర్టులోకి నగరంలోకి రాకుండా అడ్డగించారన్నారు. విజయనగరం తీర్థాలు గుడికి వెళుతుంటే బుల్డేజర్లు, జేసీబీలు పెట్టి రాకుండా చేయాలని చేశారని మండిపడ్డారు. లులు గ్రూప్ కూడా త్వరలో విశాఖకు వస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని... ఇప్పటికే రోడ్ మ్యాప్ కూడా పూర్తయిందని వెల్లడించారు. విశాఖ అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అనువైన ప్రాంతమన్నారు. హెూటల్స్, కాన్సెర్ట్స్, క్రికెట్ మ్యాచ్లు జరిగే వైబ్రేంట్ సిటీ విశాఖపట్నం అని తెలిపారు.

## ముస్లింలకు వేముల రంజాన్ శుభాకాంక్షలు

- బిఆర్ఎస్ అన్ని మతాలను గౌరవిస్తుందని వెల్లడి
- హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకంపై ఆగ్రహం



**నిజామాబాద్,మార్చి31( వెలుతురు):**
ముస్లింలకు మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా బాబాపేటలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు మోయిజ్ ఇంట్లో విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభు÷-వంలో అన్ని మతాల పండగలను ప్రభుత్వం ఆదరించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో తెలంగాణ ఆగం అవుతోందన్నారు. వరిపంటలకు నీరు అందడం లేదన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి లేదన్నారు. గ్రామాల్లో తాగునీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. భూములుల అమ్మి ప్రభుత్వాన్ని నడిపే ప్రభుత్వంగా మారిందన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీచ్ఛార్జినిప్రశాంత్ రెడ్డితీవ్రంగా ఖండించారు. యూనివర్సిటీలో పోలీసులను మోహరించి నిరసన తెలియజేసిన విద్యార్థినుల్ని లాఠీలతో కొట్టడం, పోలీసులు స్టేషన్‌కి ఈడ్చుకెళ్లడం.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. కేంద్ర విద్యాసంస్థలకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వం తమ వ్యాపార ప్రయోజనాలకు వాడుకోవడమేంటని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును, రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని మండిపడ్డారు. విద్యాసంస్థల భూముల అమ్మకాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నారా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే హింసించడమేనా మీ ప్రజాస్వామ్యం అని అడిగారు. జీవవైవిధ్యాన్ని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ భూములను అమ్మి కాంక్రీట్ జంగల్ సష్టిస్తారా చెప్పాలని స్పష్టం చేశారు. 400 ఎకరాల భూమిలో ఉన్న వన్యప్రాణులను నాశనం చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు భూమిని అప్పగించాలనుకోవడం ఎంతవరకు న్యాయమేని ప్రశ్నించారు. భూముల వేలాన్ని నిలిపివేయడానికి పర్యావరణ, అటవీ శాఖలు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. యూనివర్సిటీ భూములను రక్షించేందుకు భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని పార్టీలకతీతంగా అందరూ ఏకం కావాలని ఆయన కోరారు. ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పునరాలోచించి, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కొడాలి నానికి తీవ్ర గుండె సంబంధ వ్యాధి

- హుటాహుటిని ముంబై తరలింపు

**అమరావతి,మార్చి31( వెలుతురు):**
మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను ప్రత్యేక విమానంలో ముంబైకు బయలుదేరి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె సంబంధిత వ్యాధితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఎఐజి ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో నాని చేరారు. అయితే ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్‌ పూడుకుపోయినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలీకృతం కాకపోవడంతో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు. చాలా యాక్టివ్‌గా ఉన్న నాని.. ఆ తరువాత జీర్ణకోస సంబంధిత వ్యాధి ఉందంటూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరారు. అయితే కొడాలి నానిని పూర్తిగా పరీక్షించిన వైద్యులు.. ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు న్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీ చేయాలని భావించారు వైద్యులు. అయితే సర్జరీ క్రిటికల్‌గా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ముంబైకు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయనను ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్‌లో సోమవారం ముంబైకు తరలించారు.

# రామ్‌మందిర్ వాచ్‌ను ధరించిన సల్మాన్

## అభ్యంతరం వ్యక్తం చేసిన ముస్లిం సంఘాలు



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సికిందర్ సినిమా ఆదివారం (మార్చి 30) విడుదల కానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా సల్మాన్ ఖాన్ ఇటీవల ప్రత్యేక గడియారం ధరించి పోజులిచ్చాడు. ఈ గడియారం 'రామ జన్మభూమి ఎడిషన్' కు సంబంధించినది. ఇది సల్మాన్ అభిమానుల దృష్టిని బాగా ఆకర్షించింది. అదే సమయంలో వివాదాస్పదమూ అయ్యింది. సల్మాన్ రామ జన్మభూమి వాచ్ ధరించడంపై ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. సల్మాన్ తప్పుచేశాడని, క్షమాపణ చెప్పాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విషయం గురించి సోషల్ మీడియాలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. 'సల్మాన్ ఖాన్ రామమందిరానికి సంబంధించిన వాచ్‌ను ధరించాడు. ముస్లింగా ఉన్నప్పుడు అలాంటి గడియారాన్ని ధరించడం హరామ్' అని ఆల్ ఇండియా ముస్లిం జమాత్‌కు చెందిన మౌలానా షాహబుద్దీన్ రజ్వీ సల్మాన్ పై విమర్శలు చేశారు. 'సల్మాన్ ఖాన్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న వ్యక్తి. ఆయనకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. కానీ అతను ఓ ముస్లిం. మరి, ఇలాంటి వాచ్ ధరించడం సరైనదేనా? అది సల్మాన్ ఖాన్ అయినా లేదా మరే ఇతర ముస్లిం అయినా రామమందిరాన్ని లేదా మరే ఇతర ముస్లిమేతర అంశాలను ప్రచారం చేస్తే, అది చట్టవిరుద్ధం. దానిని హరామ్ గా పరిగణిస్తారు. షరియా సూత్రాలను పాటించాలని నేను సల్మాన్ ఖాన్‌ను కోరుతున్నాను" అని మౌలానా రజ్వీ డిమాండ్ చేశారు.

# రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ



మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి పులిస్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి. అప్పుడే సంతోషంగా ఉంటాము. సంతోషాన్ని కాదు బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని స్వీకరిస్తూ ముందుకుపోతేనే జీవితం బాగుంటుంది. మరోవైపు ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిస్థితులనైనా స్వీకరించాల్సి ఉంటుందని విజయ్ వర్మ అన్నారు. ఇటీవల తమన్నా- విజయ్ వర్మ బ్రేకప్‌కి సంబంధించి కూడా అనేక ప్రచారాలు నడిచాయి. ఆ సమయంలో ఓ వేదికపై తమన్నా ప్రేమ గురించి మాట్లాడారు. నిస్వార్థమైన ప్రేమను నేను నమ్ముతాను. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే సమస్యలు ఉత్పన్నమవుతాయి అని ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. తాను రిలేషన్‌లో ఉన్నప్పుడు కన్నా లేనప్పుడే చాలా ఆనందంగా ఉన్నాను. భాగస్వామి విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇబ్బందులు తప్పవు అని కూడా తమన్నా హెచ్చరించింది. విజయ్ వర్మ, తమన్నా దాదాపు రెండేళ్లు చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. కాని ఇటీవల తమన్నా, వర్మలు జంటగా కనిపించడమే లేదు. ఏ కార్యక్రమానికైనా విడివిడిగానే హాజరవుతుండడంతో అందరిలో అనేక అనుమానాలు కలిగాయి. ఈ మధ్య రవీనా టాండన్ నివాసంలో జరిగిన హెూలీ వేడుకల్లోనూ తమన్నా ఒంటరిగానే పాల్గొన్నారు. విజయ్ వర్మ సపరేట్‌గా వచ్చారు. సెలబ్రేషన్స్ కూడా విడివిడిగానే జరుపుకున్నారు. ఇక 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2'లో తమన్నా, విజయ్ వర్మ నటించారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. కాని ఈ మధ్య మాత్రం ఎక్కడా ఇద్దరు కలిసున్న ఫొటోలు కూడా లేవు. దీంతో ఈ జంట నిజంగా విడిపోయారని ప్రచారం మొదలైంది.


# శ్రీలంకలో ఎంజాయ్ చేస్తున్న భాగ్యశ్రీ

## ఫొటోల్ షేర్ చేస్తూ హంగామా

హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉంది. రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది. దీంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా తన సోషల్ మీడియాలో శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. బెడ్ పై మామిడిపండ్ల ముక్కలను పెట్టుకొని, వాటిని వయ్యారంగా తింటూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో షేర్ చేస్తూ.. శ్రీలంక వైబ్ కు మ్యాచ్ అయ్యేలా కాస్త స్వీట్ నెస్.. ఎవరైనా మామిడిని ప్రేమించే వారున్నారా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# దర్శకుడి కోసం కష్టపడుతున్న హృతిక్‌రోషన్




హృతిక్ రోషన్.. పేరుకి బాలీవుడ్ హీరో అయినా కూడా తెలుగులోనూ ఈయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే ఉంది. పైగా ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2లో నటిస్తున్నారు కాబట్టి హృతిక్ సినిమాల గురించి మనోళ్లు కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే వార్ 2 తర్వాత క్రిష్ 4 చేయబోతున్నారు హృతిక్ రోషన్. దీనికి దర్శకుడెవరో కూడా తెలిపోయిందిప్పుడు. హృతిక్ కెరీర్‌లో ఎన్ని సినిమాలున్నా.. క్రిష్ ఫ్రాంచైజీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సిరీస్‌లో వచ్చిన కోయి మిల్ గయా, క్రిష్ 2, క్రిష్ 3 బ్లాక్‌బస్టర్ అయ్యాయి. అందుకే క్రిష్ 4 కోసం చాలా ఏళ్లుగా వేచి చూస్తున్నారు ఫ్యాన్స్. బడ్జెట్ కారణంగా హెూల్డ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు కన్ఫర్మ్ అయింది. హృతిక్ రోషన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. 25 ఏళ్ళ కింద నిన్ను హీరోగా పరిచయం చేసిన నేను.. ఇప్పుడు దర్శకుడిగానూ పరిచయం చేస్తున్నానంటూ రాకేష్ రోషన్ ట్వీట్ చేసారు. ఆదిత్య చోప్రాతో కలిసి క్రిష్ 4 నిర్మిస్తున్నారీయన. త్వరలోనే ఈ సినిమా షూట్ షురూ కానుంది. మరి హీరోగా సక్సెస్ అయిన హృతిక్.. దర్శకుడిగానూ తన మార్క్ చూపిస్తారా లేదా అనేది చూడాలిక.



# బ్లాక్ శ్యారీలో మెరిసిపోతున్న కీర్తిసురేష్

అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన పూజా హెగ్డె



బ్యూటీ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఒక లైలా కోసం అంటూ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు ముకుంద సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఆ సినిమాలో గోపిక పాత్రలో నటించి, తన అందంతో టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ ఏర్పరుచుకుంది. ఇక ముకుంద మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోల సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ నే షేక్ చేసింది ఈ చిన్నది. కానీ ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో పూజా క్రేజ్ తగ్గింది తెలుగులో, దీంతో బాలీవుడ్ , కోలీవుడ్ చెక్కేసి అక్కడ వరస సినిమాలతో బీజీ అయ్యింది. కొన్ని రోజుల పాటు చాలా సైలెంట్ అయిపోయిన ఈ బ్యూటీ ఇప్పుడిప్పుడే ఆఫర్స్ అందుకుంటుంది. ఓవైపు సినిమాలు, మరోవైపు స్పెషల్ సాంగ్స్ అంటూ బిజీ అయిపోయింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేసే ఈ చిన్నది తాజాగా, పొట్టి గౌన్ లో తన అందాలతో రెచ్చిపోయింది. షార్ట్ గౌన్ ధరించి, ముద్దులతో రెచ్చిపోయింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా అమ్మడు అందాలు మాత్రం అదుర్స్

తాన్య రవిచంద్రన్... తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ 'మాయోన్' , రవి మోహన్ 'అకిలన్' చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో అడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతిపోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కనిపించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయనతార చెల్లి పాత్రలో నటించింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.



# వివాదంలో 'ఎల్ 2 ఎంపురాన్'

## హింది వ్యతిరేక చిత్రంగా పేర్కొన్న ఆర్ఎస్ఎస్




స్టార్ నటుడు మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రం వివాదంలో చిక్కుకున్నది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఈ మూవీని హిందూ వ్యతిరేక చిత్రంగా అభివర్ణించింది. కాంగ్రెస్ ఈ చిత్రానికి మద్దతు ప్రకటించగా.. బీజేపీ మాత్రం మిన్నకుండిపోయింది. ఎంపురాన్ చిత్రం ఈ నెల 27న విడుదలైన విషయం తెలిసిందే. ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్నది. మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎల్ 2 ఎంపురాన్‌పై ఆర్ఎస్ఎస్ తీవ్రంగా విమర్శలు గుప్పించింది. ఆర్ఎస్ఎస్ మౌత్ పీస్ ఆర్గనైజర్‌లో ప్రచురించిన కథనం ప్రకారం.. ఈ చిత్రం 2002 గోద్రా అల్లర్ల నేపథ్యాన్ని ఉపయోగించి హిందూ వ్యతిరేక రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించింది. ఈ మూవీ స్టోరీ హిందువులను కించపరచడమే కాకుండా.. ప్రత్యేకంగా హిందూ అనుకూల రాజకీయ భావజాలాలను లక్ష్యంగా చేసుకుంటుందని విమర్శించింది. ఈ సినిమా హిందూ వ్యతిరేక, బీజేపీ వ్యతిరేక కథనాన్ని వ్యాప్తి చేయడానికి ఒక మాధ్యమమని.. వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించారంటూ మండిపడింది. భారతదేశంతో సహా ఉపఖండంలో జరుగుతున్న మారణహెూమం మధ్య హిందువులను విలన్లుగా చిత్రీకరించే హిందూ వ్యతిరేక ప్రచార చిత్రం ఎంపురాన్ అంటూ మండిపడింది. బీజేపీ కేరళ ప్రధాన కార్యదర్శి పీ సుధీర్ మాట్లాడుతూ ఈ మూవీ తన దారిలో వెళుతుందని.. పార్టీ సైతం తన పని తాను చేసుకుంటుందన్నారు. ఈ సినిమాతోనూ పార్టీ ప్రభావితం కాదని.. సంఘ్‌కు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచే హక్కు ఉందని.. అది మంచి చిత్రమా? లేదా? అన్నది నిర్ణయించుకునే హక్కు ప్రేక్షకులకు ఉందని పేర్కొంది. కేరళ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కుట్టతిల్ మూవీకి మద్దతు ప్రకటించారు. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి నిరాధారమైన అబద్ధాలు, మతపరమైన ద్వేషాలతో కూడిన చిత్రాలకు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించే వ్యక్తులు ఇప్పుడు ఎంపురాన్‌ను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మూవీని నిర్మించిన నిర్మాత పురస్కారానికి అర్హుడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి దివంగత కొడియేరి బాలకృష్ణన్ కుమారుడు, నటుడు బినీష్ కొడియేరి పేర్కొన్నారు.

## హెచ్‌సీయూ వర్సిటీ వద్ద భారీ బందోబస్తు




**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద సెక్యూరిటీ పెంచారు. యూనివర్శిటీ లోపల బయట భారీగా పోలీసుల మోహరించారు. వర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలను బుల్డోజర్ లతో చదును చేసేందుకు యత్నించడంతో విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీ సిబ్బంది భగ్గుమన్నాయి. యూనివర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ స్టూడెంట్స్ గళమెత్తారు. దీంతో నిన్న రాత్రి యూనివర్శిటీ పరిసరాలు రణ రంగంగా మారాయి. రాత్రి యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను, విద్యార్థి నేతలను రాత్రి 10 తర్వాత విడుదల చేశారు. సోమవారం కూడా ఆందోళనలు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు అలెర్ట్ అయ్యారు. హెచ్‌సీయూ వద్ద పోలీసులు భద్రతను కొనసాగిస్తున్నారు. యూనివర్సిటీకి సంబంధించిన ప్రధాన ద్వారంతో పాటు సెంట్రల్ యూనివర్సిటీ లోపల కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలం వేసే ప్రయత్నం చేస్తోందంటూ వర్సిటీకి చెందిన విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గత రాత్రి విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి.. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. నిన్నంతా వర్సిటీ లోపల, బయట రణరంగంగా మారింది. ఈ క్రమంలో సోమవారం కూడా ఉద్రిక్తతలు కొనసాగుతాయని భావించిన పోలీసులు.. ముందస్తు చర్యల్లో భాగంగా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. వర్సిటీ లోపలకు వెళ్లే వారి వివరాలను అడిగి తెలుసుకుని.. యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు, సిబ్బందిని మాత్రమే లోపలకు పంపిస్తున్నారు.

## భక్తిప్రపత్తులతో రంజాన్ వేడుకలు



**వరంగల్, మార్చి31( వెలుతురు):**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదులను ప్రార్థనల కోసం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల్లో గల ఈద్గాల వద్ద ప్రార్థనల కోసం చేసిన ఏర్పాట్లను పోలీసులు, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు. ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని నాయకులు, అధికారులు కోరారు. అలాగే ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో వరంగల్ ఈద్గాలు మసీదులో రంజాన్ సందడి నెలకొంది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లోనూ మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి.

## రెండురోజులు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని ముచ్చట చెప్పింది. రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాత్రి నుంచి ఏప్రిల్ 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశం ఉందని వెల్లడించింది. భూ ఉపరితలం వేడెక్కడంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఏప్రిల్ 4న వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 2, 3 తేదీల్లో పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

- నేటి నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**



హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్‌చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.

# సీఎం అనే సోయి లేని రేవంత్

- రోజురోజుకూ దిగజారుడు మాటలు
- నీళ్లివ్వలేని కాంగ్రెస్ సర్కార్‌తో రైతులకు ఇబ్బందులు : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
ముఖ్యమంత్రి అనే సోయి లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన భాష తీరే ఆయన్ను బొందపెడుతుందని వ్యాఖ్యానించారు. అదే భాష, అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చినా ఆయన మూర్ఖత్వం తగ్గడం లేదని ఎద్దేవా చేశారు. హుజూర్‌నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అవే పచ్చి అబద్ధాలు, అర్థం లేని ఆరోపణలతో పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా ఏ సభ సాగట్లేదని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప.. రేవంత్ రెడ్డి మూర?త్వపు మాటలకు కాదని స్పష్టం చేశారు. కాళేశ్వరాన్ని కేసీఆర్‌కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి నుంచి ఎలాంటి స్పందన లేదని జగదీశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయని, పంట పొలాల వద్ద అన్నదాతలు కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారని తెలిపారు. కేసీఆర్‌కు ఉరివేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని.. ప్రజలే రేవంత్‌కు



ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ప్రజలు తిరగబడితే ఎలా కూలియాయో ఒకసారి పక్కదేశాలను చూస్తే తెలుస్తుందని హితవుపలికారు. సీఎం రేవంత్ రెడ్డి తన పద్ధతి, భాష మార్చుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని జగదీశ్ రెడ్డి సూచించారు. గత ఏడాది కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు.. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియట్లేదని సందేహం వ్యక్తం చేశారు. నీళ్లు ఇవ్వమంటే రైతులు పొలాలు వేసుకోరని అన్నారు. నీళ్ళు ఇస్తామని నేడు ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారని తెలిపారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది.. చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9 లక్షల క్యూసెక్కుల నీరును పారించామని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్‌రెడ్డికి శాపనార్థాలు పెడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామన్న రైతు రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదు.. రైతు బీమా లేదు.. ప్రతీది మభ్యపెట్టి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదని అన్నారు. ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడా సమాధానం లేదని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే మానేశారని పేర్కొన్నారు. వానాకాలంలో ఏ పంట ఎంత కొన్నారని ప్రశ్నించారు. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికే బోనస్ ఇస్తామని చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న హుజూర్ నగర్‌లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి అదే మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని ప్రదర్శించాడని జగదీశ్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్‌ను తిట్టడం తప్ప ఆయనకు వేరే పనే లేదని అన్నారు. కేసీఆర్‌పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారని.. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదని అన్నారు. ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ

- పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు
- ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్

**విశాఖపట్టణం,మార్చి31( వెలుతురు):**
విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ–ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు.. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో అర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం



విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్‌ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు–ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు–ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# హన్మకొండలో టాటూగ్యాంగ్ హల్‌చల్

- భారీ దోపిడీకి పక్కా స్కేచ్.. ఓ ఇంట్లో భారీ దోపిడీ
- సీసీ కెమెరాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- అంతర్రాష్ట్ర ముఠా పనేనని అనుమానాలు

**వరంగల్, మార్చి31( వెలుతురు):**
వరంగల్‌లో "టాటూ గ్యాంగ్".. భారీ దోపిడీలకు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగిన ఈ ముఠా టార్గెట్ చేసింది.. విశాలంగా ఉంటే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి లూటీలకు బరితెగిస్తోంది.. తాజాగా హనుమకొండ పరిధిలోని ఓ ఇంట్లో భారీదోపిడీకి ప్రయత్నం చేశారు.. అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. సీసీ కెమెరా ఫుటేజ్ చూసి షేక్ అయిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యారణ్యపురిలో జరిగిన రాబరీ నగరమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది..సీసీ కెమెరా ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.. ఈ దోపిడికి పాల్పడిన ముఠా మామూలు దొంగలు కాదని కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అని గుర్తించారు.. మొత్తం ఆరుగురు వ్యక్తులు ముసుగులు ధరించి దోపిడీలకు పాల్పడ్డారు.. వాళ్ళ ఒంటిపై ప్రతి ఒక్కరి ఎడమ చేతిపై పచ్చబొట్టు, చేతిలో మారణాయుధాలు కలిగి ఉండడం చూసి ఇదేదో డిఫరెంట్ డేంజర్ గ్యాంగ్‌గా



భావిస్తున్నారు. విద్యారణ్యపురిలో దోపిడీకి పాల్పడిన ఈ ముఠా ఆ ఇంటి కిటికీ గ్రిల్స్ ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారు.. విలువైన వస్తువులు దొంగిలించారు.. సీసీ కెమెరాల్లో వాళ్ల దోపిడి దృశ్యాలు అంతా రికార్డయ్యాయి. అర్ధరాత్రి దోపిడికి పాల్పడిన ముఠా రెండున్నర గంటలపాటు ఆ ఇంట్లోనే గడిపినట్టుగా సీసీ కెమెరా ఫుటేజ్‌లో లభ్యమైన ఆధారాలను బట్టి పోలీసులు గుర్తించారు.. ఈ ముఠా ఇంట్లోకి ప్రవేశించిన సమయంలో ఆ ఇంట్లోని వారు గాఢ నిద్రలో ఉన్నారు. ఎవరు నిద్రలేచి ప్రతిఘటించకపోవడంతో అంతా ప్రాణాలతో బయటపడ్డారు.. లేకపోతే ఊహించిన విధంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ దోపిడీ ఘటన జరిగి 24 గంటల వ్యవధిలో వాళు ్ళ ఇంకా సిటీ దాటి వెళ్ళలేదని పోలీసు నిఘా వర్గాలు, టీమ్స్ గుర్తించాయి.. ఆరు ప్రత్యేక బృందాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ ముఠా వరంగల్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని.. కచ్చితంగా ఏదో ఒక దారుణానికి పాల్పడతారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ముందుగా అప్రమత్తమైన పోలీసులు.. నగర పరిసరాలన్నీ జల్లెడ పడుతున్నారు.. టాటూ దొంగల గురించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దొంగల గురించి ఏమైనా సమాచారం ఉంటే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.

## మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

- కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు

**హైదరాబాద్, మార్చి31( వెలుతురు):**
మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్‌అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్‌ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్నిస్తున్నారు. రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్‌ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది.

ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్‌ఎంఆర్, ఎల్‌అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్‌అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com